




VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, Rajahmundry, Kakinada, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

RNI No.52722/90 సంపుటి: 38 సంచిక : 142 విశాఖపట్నం, 11 మార్చి 2026 బుధవారం E-mail : vspnews@gmail.com పేజీలు : 8 వెల : రూ.2.00

అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్
దినపత్రిక
Contact :
9100986584, 95535 74250

## ఏపీలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారుల నియమాకం

**అమరావతి, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** ఏపీ వ్యాప్తంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు, నగరపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఇవాళ్టి నుంచి 6 నెలలు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవరకు ప్రత్యేక అధికారులు పాలన సాగించనున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు, విజయనగరం, మచిలీపట్నం, చిత్తూరు కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

## మళ్లీ భారీగా అప్పు
## తెచ్చిన చంద్రబాబు ప్రభుత్వం



**అమరావతి, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ భారీగా అప్పు తెచ్చింది. ఆర్‌బీఐ సెక్యూరిటీల వేలం ద్వారా రూ.3 వేల కోట్ల అప్పు తీసుకొచ్చింది. ఇప్పటికే పరిమితికి మించి అప్పులు చేసిన బాబు ప్రభుత్వం అక్కడికీ ఆగడం లేదు.

బడ్జెట్, కార్పొరేషన్ల అప్పులు రూ.3.30 లక్షల కోట్లు దాటిపోయాయి. ఈ రూ.3 వేల కోట్లతో రూ.1,82,264 కోట్లకు చేరింది బడ్జెట్ అప్పు. 21 నెలల్లో భారీగా బడ్జెటరీ అప్పులు తెచ్చింది బాబు సర్కార్. బడ్జెట్ బయట భారీగా అప్పులు తీసుకొస్తోంది. బాబు సర్కారు అప్పుల్లో దేశంలోనే నం.1 స్థానంలో నిలిచింది.

మరోవైపు, ఏపీలోని రైతులు దేశంలోనే అత్యధిక అప్పుల భారాన్ని మోస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి ఏపీలో రైతన్నల నెత్తిన 3,75,254 కోట్ల రూపాయల అప్పుల భారం పడింది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయశాఖ పార్లమెంట్లో అధికారికంగా వెల్లడించింది. లోక్ సభలో లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. రైతులపై 2,01,744 కోట్ల రూపాయల పంట రుణాల భారం ఉండగా, టర్మ్ లోన్ భారం 1,73,510 కోట్ల రూపాయలగా ఉంది. మొత్తంగా రైతులపై 3,75,254 కోట్ల రూపాయల రుణ భారంగా మారింది. దేశంలోనే రైతుల రుణభారంలో రెండో స్థానంలో ఏపీ ఉంది.

## వంటగ్యాస్ కొరత..
## కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** దేశంలో గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. LPG, CNG సంస్థలు పదిశాతం మేర ఉత్పత్తి పెంచాల్సిందిగా కంపెనీలకు ఆదేశించారు. అదేవిధంగా వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలుంటాయని సంస్థలకు హెచ్చరించారు. దేశంలో చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది.

కాగా చమురు కేంద్రాలు ఇదివరకే ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాయని తెలిపారు. గ్యాస్ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్‌తో చర్చలు జరిపారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. దీంతో ముంబై, బెంగళూరు లాంటి ప్రధాన నగరాల్లో హోటళ్లు మూతపడ్డాయి. దీంతో దేశంలో వంటగ్యాస్ లభ్యతపై సందిగ్ధత ఏర్పడింది.

## అదంతా అసత్యం...
### ఆ వార్తా కథనాన్ని ఖండించిన తితిదే



**తిరుమల, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** తిరుమల శ్రీవారి పరకామణిలో భారీగా బంగారం చోరీ జరిగిందని మంగళవారం ఓ దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యమని తితిదే ⏭ తరువాయి 2లో..

## ఈ క్షిపణులను ఇరాన్ ధనాధనా వేసిందనుకో




**టెహ్రాన్:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. పశ్చిమాసియాను యుద్ధ భయాలు వీడడం లేదు. అయితే, ఇప్పుడు ఇరాన్ వద్ద ఉన్న ఓ శక్తిమంతమైన ఆయుధం పలు దేశాలకు వణుకు పుట్టిస్తోంది. ఆ ఆయుధాన్ని నాశనం చేసేందుకే.. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భూతల దాడులకు సిద్ధమవుతున్నారు. ఇంతకీ ప్రపంచాన్ని కలవరపరుస్తున్న ఆ ఆయుధం ఏమిటి? ఇరాన్ దాచిన ఆ ఆయుధాన్ని వెలికి తీయడం అమెరికా, ఇజ్రాయెల్ బలగాలకు సాధ్యమవుతుందా?

**భూ గర్భంలో దాచిన ఇరాన్**

ఆ ఆయుధాన్ని ఇరాన్ భూ గర్భంలో దాచింది. ఇరాన్ వద్ద ఉన్న ఆ శక్తిమంతమైన క్షిపణి గురించి, దాని విధ్వంసక సామర్థ్యం, పరిధి ఏమిటన??న విషయాలపై పాశ్చాత్య, పశ్చిమాసియా దేశాల నెటిజన్లు సెర్చింజన్లను జల్లెడపడుతున్నారు. ఇరాన్ వద్ద గగనతల దాడులకు కేవలం రెండు సుఖోయ్-14 యుద్ధ విమానాలుండగా.. వాటిని నాశనం చేసినట్లు ఖతార్ ఇప్పటికే ప్రకటించింది. అయితే.. మిగ్-29 విమానాలు 24 దాకా ఉన్నాయి. పాత తరం ఫాంటమ్ జెట్లు 60 వరకు, ఎఫ్-14 యుద్ధ ⏭ తరువాయి 2లో..

## బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి హౌస్ అరెస్ట్



**కదిరి, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరిలో టీడీపీ-బీజేపీ నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. కదిరిలో ఆధిపత్యం కోంస టీడీపీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తంటాలు పడుతున్న నేపథ్యంలో బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డిని కట్టడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో పాల్గొనేందుకు బీజేపీ నేత విష్ణువర్ధన్‌కు పర్మిషన్ ఇవ్వలేదు.

రథోత్సవరం పాల్గొనవద్దని బీజేపీ నేతలకు టీడీపీ ఎమ్మెల్యే హుకుం జారీ చేశారు. దాంతో ఇది కాస్తా ఆధిపత్య పోరుకు దారి తీసింది. గత కొన్నేళ్లుగా లక్ష్మీనరసింహ రథోత్సవంలో భక్తులకు విష్ణువర్ధన్ సూచనలు చేస్తూ వస్తున్నారు. అయితే దీనికి అడ్డుకట్టవేయాలనే క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్.. ఆ ఉత్సవంలో పాల్గొనవద్దని బీజేపీ నేతలకు హుకుం జారీ చేశారు. ఒకవేళ బీజేపీ నేతలు వస్తే దాడులు చేసేందుకు టీడీపీ శ్రేణులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా విష్ణువర్ధన్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

## యుద్ధం ఎఫెక్ట్
### గ్యాస్‌కొరతతో హెటళ్లు బంద్



**పశ్చిమాసియా :** పశ్చిమాసియా యుద్ధం ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు సంక్షోభం తలెత్తే అవకాశం ఉండడంతో భారత్‌తో పాటు ఇతర దేశాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎల్‌పీజీ సిలిండర్ల కొరత నేపథ్యంలో హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు బంద్‌ను సైతం ప్రకటించాయి. ప్రస్తుతం దేశంలో ఎల్‌పీజీ పరిస్థితి ఏలా ఉంది అనే వివరాలు తెలుసుకోవాలనుందా అయితే మరెందుకు ఆలస్యం ఈ స్టోరీపై ఓ లుక్కేయండి.

ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్ భారత్‌పై ఇప్పుడిప్పుడే మొదలైంది. ప్రెట్రోల్, డీజీల్ ధరలపై ఈ ప్రభావం ఇప్పటికే పెద్దగా లేకపోయినా ఎల్‌పీజీ సిలిండర్ల కొరత ప్రారంభమైంది. గ్యాస్ కొరతతో బెంగళూరులో వ్యాపారులు ఇప్పటికే హోటళ్లు, రెస్టారెంట్ల బంద్‌ను పాటిస్తున్నారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కూడా 25 శాతానికి పైగా హోటళు మూతపడ్డాయి. రేపటి నుంచి ఈ సంఖ్య 50 శాతానికి పెరిగినా ఆశ్చర్యం లేదని ముంబై హోటల్స్ అసోసియేషన్ నేతలు తెలిపారు. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఏపీలోని విశాఖలో కూడా హోటళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. హైదరాబాద్ నగరంలో సాధారణంగానే రద్దీ ఉండగా ప్రస్తుతం రంజాన్ మాసం కొనసాగుతుంది. దీంతో గ్యాస్ కొరత ప్రభావం హోటళ్లు, బేకరీలపై పడుతుందనే ఆందోళన వ్యాపారుల్లో వ్యక్తమవుతోంది.

**గ్యాస్ కొరతపై కేంద్రం స్పందన**

యుద్ధం ప్రారంభమైన ఒకట్రెండు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్‌పై ఎలాంటి ప్రభావం ఉండదని, మన వద్ద 21 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రకటన చేసింది. అయితే.. తాజాగా హోటళ్లు, రెస్టారెంట్ల బంద్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా సమావేశమైంది. ఈ అంశంపై సీరియస్‌గా దృష్టి సారించింది. అత్యవసర సేవల చట్టం.. ఎస్మా పరిధిలోకి గ్యాస్ సరఫరాను తీసుకువచ్చింది. బ్లాక్ ⏭ తరువాయి 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు..
## ప్రభాకర్ రావుకు బెయిల్



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని పాస్‌పోర్టు ట్రయల్ కోర్టులో సరెండర్ చేయాలని ఆదేశించింది. రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కార్యాలయం కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు.. సుప్రీంకోర్టులో ఇది వరకే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజ్నూరీరు చేసింది. పాస్‌పోర్టు సరెండర్ చేయాలని ట్రయల్ కోర్టు అనుమతి ⏭ తరువాయి 2లో..



## చర్లపల్లి-కామాఖ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్
## తెలుగు రాష్ట్రాల రూట్ గైడ్

**అమరావతి, హైదరాబాద్ :** నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ఉభయ తెలుగు రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) తమిళనాడు, మధ్య కనెక్టివిటీనీ పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ కొత్త నాగర్‌కోయిల్-చర్లపల్లి మధ్య అమృత్ భారత్ రైలును ప్రారంభించనుంది. ఇది దిగువ, దిగువ-మధ్యతరగతి ⏭ తరువాయి 2లో..

## కదిరి లక్ష్మీనరసింహ స్వామి
## రథోత్సవంలో తొక్కిసలాట




**కదిరి, విశాఖ సమాచారమ్, మార్చి 10 :** అనంతపురం జిల్లా కదిరి లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. రథోత్సవం దగ్గర తొక్కిసలాట జరిగింది. రథం కింద పడి ఐదుగురు భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వారిని అక్కడి సిబ్బంది ఆసుపత్రికి తరలించి, చికిత్స అందేలా చేశారు. మరోవైపు, కదిరిలో టీడీపీ-బీజేపీ నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. కదిరిలో ఆధిపత్యం కోసం టీడీపీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ తంటాలు పడుతున్న నేపథ్యంలో బీజేపీ నేత విష్ణువర్ధన్రెడ్డిని కట్టడి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో పాల్గొనేందుకు బీజేపీ నేత విష్ణువర్ధకు ⏭ తరువాయి 2లో..

# ఉపాధ్యాయులకు విషమ 'పరీక్ష'



**అమరావతి, విశాఖ సమాచారమ్, మార్చి 10 :**

విద్యాశాఖలోని పరీక్షల నిర్వహణ విభాగం తప్పులు ఉపాధ్యాయుల పాలిట శరాఘాతాలుగా మారాయి. ఆ తప్పులను సరిదిద్దాల్సిన సర్కారు అదేమని అడిగిన ఉపాధ్యాయులపైనే బెదిరింపులకు దిగడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 24 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెచ్‌ఎంగా ఉద్యోగోన్నతి లేదా ఆ స్థాయి ఇంక్రిమెంట్ ఇచ్చేందుకు విద్యాశాఖ ఫిబ్రవరి 14, 15 తేదీల్లో అకౌంటెంట్ టెస్ట్ నిర్వహించింది. 100 మంది దరఖాస్తు చేసుకోగా, 65 మందికి మాత్రమే హాల్‌టికెట్లను పంపింది.

దీనిపై గతంలోనే ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా సర్కారులో చలనం లేదు. 100 మార్కులకు పరీక్ష కాగా, కేవలం 90 మార్కులకు మాత్రమే పేపర్ ఇచ్?చంది. రెండు పేపర్లకు హాజరైన ఉపాధ్యాయులు ఒక్క పేపర్ మాత్రమే రాశారని, మరో పేపర్‌కు గైర్హాజరయ్యారంటూ ఫెయిల్ చేసింది. సోమవారం రాష్ట్ర పరీక్షల విభాగం విడుదల చేసిన ఫలితాల్లో ఈ దారుణాలు వెలుగుచూశాయి. ఫలితాలు చూసి అవాక్కవడం టీచర్ల వంతైంది.

**పేపర్లు వ్యాల్యూయేషన్ చేయలేదు..**

అకౌంటెంట్ టెస్టుకు హాజరైన 65 మందిలో 23 మంది ఫెయిల్ అయినట్టు సోమవారం ఫలితాల్లో చూపారు. ఇందులో చాలామంది ఒక పేపర్‌కు హాజరై మరో పేపర్‌కు గైర్హాజరయ్యారంటూ ఆబ్సెంట్ వేశారు. అన్నమయ్య జిల్లాలో సీనియర్ ఉపాధ్యాయురాలు చింతలబోయిన స్రవంతి విజయవాడలో నిర్వహించిన పరీక్షకు హాజరయ్యారు. ఇందుకు ఆమె వేసిన ఎఫ్ఆర్ఎస్ (అటెండెన్స్) నమోదై ఉంది. కానీ ఆమె పేపర్-1 ఆబ్సెంట్ అయినట్టు ఫలితాల్లో చూపారు. అలాగే బా పట్ల జిల్లాకు చెందిన సీహెచ్ ప్రభాకర్ రెండు పేపర్లకు హాజరవగా, అటెండెన్స్ లేదని చూపారు.

అంతేగాక, పేపర్-1కి 20 మార్కులు, పేపర్--2కి 21 మార్కులు వేసి ఫెయిల్ అయినట్టు చూపించారు. మిగిలిన వారికీ ఇలా జరగడంతో అసలు పేపర్ల వ్యాల్యూ యేషన్ చేయలేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 2024 డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షలోనూ ఇదే దుస్థితి ఎదురైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులకు ఎంతో కీలకమైన పదోన్నతి పొందే పరీక్ష నిర్వహణలో ఇంత నిర్లక్ష్యమేంటని నిలదీశారు. తాము రాసిన పరీక్ష పేపర్ల జెరాక్సు ఇస్తే పాఠశాల విద్యాశాఖ పరీక్షల విభాగం బండారం బయటపడుతుందని డిమాండ్ చేస్తున్నారు.

# దీపికది ఆత్మహత్యే!

**- అందుకు ప్రేరేపించిన డాక్టర్ అమర్ అరెస్టు**

**- వీడిన పీజీ వైద్య విద్యార్థిని మృతి మిస్టరీ**



**లబ్బీపేట (విజయవాడ తూర్పు), విశాఖ సమాచారమ్, మార్చి 10 :** విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో ఎనస్థీషియా పీజీ విద్యార్థిని బత్తుల దీపిక గతనెల 5న అనుమానాస్పదంగా ఆపరేషన్ థియేటర్‌లో మృతిచెందిన ఘటన మిస్టరీ వీడింది. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోస్టుమార్టం రిపోర్టు ద్వారా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అయితే, దీపికను ఆత్మహత్యకు ప్రేరేపించాడనే కారణంతో ఎనస్థీషియా సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అమర్ సహాస్‌ను సోమవారం మాచవరం పోలీసులు అరెస్టు చేశారు.

తన కుమార్తె మృతికి అమర్ కారణమంటూ దీపిక తండ్రి కోదండరామిరెడ్డి ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు, మంత్రులు లోకేశ్, సత్యకుమార్ యాదవ్, హెల్త్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేశారు. అంతేకాక.. దీపికతో చివరిసారిగా ఫోన్‌లో డాక్టర్ అమర్ సహాస్ మాట్లాడినట్లు ఉంది. వాళ్లిద్దరికీ ప్రేమ విషయంలో విభేదాలు తులెత్తినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆమె ఆత్మహత్యకు అమర్ ప్రేరేపించాడనే కారణంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు.

**పోలీసులకు పోస్టుమార్టం నివేదిక..**

ఇదిలా ఉంటే.. దీపిక పోస్టుమార్టం నివేదిక పోలీసులకు అందినట్లు తెలిసింది. అందులో వాంతులు కాకుండా ఇచ్చే జోఫర్ ఇంజక్షన్‌తో పాటు, మజిల్ రిలాక్సేషన్, మత్తుకు వాడే ఇంజక్షన్ ఉన్నట్లుగా నిర్ధారించినట్లు సమాచారం. అయితే, జోఫర్‌తో ప్రాణాలు పోయే ప్రమాదం లేనందున.. మజిల్ రిలాక్సేషన్, మత్తు ఇంజక్షనే కారణంగా ఆమె మృతి చెందినట్లు అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఆమె రక్తంలో గుర్తించిన ఇంజక్షన్ కాలీ వెయిల్‌ను ఘటన జరిగిన రోజు ఆమె బ్యాగులో పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

# ఆ ధైర్యం ఇరాన్‌కు ఎక్కడ నుంచి వచ్చింది?




**ఇరాన్ :** ఇరాన్ యుద్ధం.. ఆ దేశం కోరుకున్నది కాదు.. అమెరికా-ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌పై యుద్ధానికి కాలు దువ్వితే, దానికి ఆ దేశం అంతే ధీటుగా బదులిస్తోంది. తమ సుప్రీం లీడర్ ఆయుతుల్లా ఖమేనిని కోల్పోయి తీవ్ర వేదనను భరిస్తూనే అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు అదే స్పీడ్‌లో ప్రతిదాడులు చేస్తోంది ఇరాన్. ఖమేనీ హత్య తరువాత ఇరాన్ పరిస్థితి ఇక ముగిసినట్లే అనుకున్నవారికి ఆ వాదన తప్పు అని నిరూపిస్తూ ఇరాన్ వరుస దాడులతో చెలరేగిపోతోంది. 'నిండా మునిగిన వాడికి చలేమిటి' అన్నట్లు ఇరాన్ యుద్ధం చేసే తీరును గమిస్తేనే అర్థమవుతోంది.

అటు చేతలతోనూ, ఇటు మాటలతోనూ అమెరికాకు గుబెల్ పుట్టిస్తోంది. ఇరాన్ సైనిక శక్తిని పూర్తిగా దెబ్బకొట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నోట రాగానే, అంతే వేగంగా స్పందించింది ఇరాన్. తమను తక్కువ అంచనా వేయొద్దని అమెరికా--ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించింది. యుద్ధాన్ని ముగించేది మీరు కాదు.. మేం అంటూ ట్రంప్‌కు కౌంటరిచ్చింది.

తాము చేసే యుద్ధం ఒక నెల, రెండు నెలలు కాదు.. ఆరు నెలలైనా కంటిన్యూగా చేస్తామని రెండు రోజుల క్రితం చెప్పిన ఇరాన్.. ఇప్పుడు పదేళ్లు అయినా యుద్ధం చేస్తూనే ఉంటామని, ఆ రెండు దేశాలే తమ శత్రువులని, వారికి నేరుగా మద్దతిచ్చే వారు కూడా తమ శత్రువులేనని చెబుతోంది. ఈ యుద్ధంలో తాము ఒంటరిగానే పోరాటం చేస్తున్నామని, తమకు ఎవరి సహాయం అవసరం లేదని కూడా అంటోంది.

**ట్రంప్‌లో భయం మొదలైందా..?**

ఇరాన్ చమురు నిల్వలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సమయంలో ట్రంప్ ఒక్కసారిగా హుకుం జారీ చేశారు. ఇరాన్ చమురు నిల్వలు మన టార్గెట్ కాదని, వాటిపై దాడులు వద్దంటూ ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. దాంతో అమెరికా-ఇజ్రాయెల్‌లో భిన్న వైఖరి కనిపించింది. ఇక ' మీ పని అయిపోయింది' అంటూ ఇరాన్ స్వయంగా లొంగిపోవాలంటూ బహిరంగంగా ప్రకటనలు ఇస్తున్న ట్రంప్‌కు ఎక్కడో భయం ఉన్నట్లే కనిపిస్తోంది. ఇరాన్ చమురు నిల్వలపై ఇజ్రాయెల్ దాడులు చేసే సమయంలో అది ప్రపంచ మార్కెట్‌పై ప్రభావం చూపుతుందని, వాటిని వద్దని ట్రంప్ ఖండించారు. అయితే ఇక్కడ ట్రంప్‌లో ఉన్నది ఒక్కటే భయం ఉండి ఉండవచ్చు. చమురు సంక్షోభం ఏర్పడితే మొత్తం ప్రపంచదేశాల ట్రంప్ ముఖాన్ని ఛీదిరించుకుంటారనే ఉద్దేశంతోనే ఇరాన్ చమురు నిల్వలపై దాడిని ఆపి ఉండవచ్చనేది విశ్లేషకులు అభిప్రాయం. మరొకవైపు అమెరికా నిఘా వర్గాల సమాచారం కూడా ట్రంప్‌లో అలజడి రేపుతున్నట్లే కనబడుతోందని అంటున్నారు.

**ఇరాన్‌ను తక్కువగా చూడొద్దు: అమెరికా నిఘా వర్గాలు**

మరొకటి ఏమిటంటే ఇరాన్ అణుబాంబును తయారు చేసే శక్తిని దాదాపు క్రోడీకరించుకుందనే అనుమానం కూడా ట్రంప్‌లో ఉంది. అమెరికా నిఘా వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెప్పాయి. తాము ధ్వంసం చేశామనే ఇరాన్ అణు కేంద్రాలను ఆ దేశం తిరిగి పునరుద్ధరించే పనిలో ఉందని అమెరికా నిఘా వర్గాలే చెప్పాయి. అయితే దానిపైనే ప్రస్తుతం తమ ఫోకస్ ఉందని, వాటిని వారు ఎక్కడికి తరలిస్తారు.. ఎలా పునరుద్ధరిస్తారు అనే దానిపై దృష్టి పెట్టినట్లు పేర్కొన్నాయి.

అంటే ఇరాన్ అణు ఆయుధాల అవసరమైన స్థాయిలో యురేనియంను శుద్ధిచేస్తోందనే విషయం అమెరికా చెప్పకనే చెప్పేసింది. అంటే అణు ఆయుధాలు ఇరాన్ నుంచి తయారైతే అదే తమకు ముప్పని అమెరికాకు బాగా తెలుసు. దాంతోనే అమెరికా కాస్త వెనక్కి తగ్గినట్లు కనబడుతుండగా, ఇరాన్ మాత్రం యుద్ధాన్ని ఘనంగా ముగిస్తామని అంటోంది. అది అమెరికా-ఇజ్రాయెల్‌కు బుద్ధిచెప్పిన తర్వాతే తమ యుద్ధం ఆగుతుందని.. అంత వరకూ యుద్ధంలో వెనకడుగేసి ప్రసక్తే లేదని అంటోంది.

**పుతిన్‌కు ట్రంప్ ఎందుకు ఫోన్ చేసినట్లు?**

ఇక్కడ మరొక విషయం ఏంటంటే రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ట్రంప్ ఫోన్ చేయడం. ఇరాన్‌పై దాడిని తొలుత ఖండించిన వారిలో పుతినే ఉన్నారు. మరి అటువంటి పుతిన్‌కు ట్రంప్ ఫోన్ చేయడం కూడా ఆసక్తికరంగా మారింది. ఇరాన్‌కు రష్యా, చైనాలు ఆయుధాలను సప్లై చేస్తున్నాయి ఆరోపించిన అమెరికా.. ఒక్కసారిగా రూట్ మార్చిందా అనేది కూడా అనుమానంగా ఉంది.

అసలు ఇరాన్ పరిస్థితి ఎలా ఉందని తెలుసుకోవడానికి ఫోన్ చేశారా.. లేక యుద్ధాన్ని ఇక్కడితో ఆపేద్దాం అని ఇరాన్‌తో మధ్యవర్తిత్వం కోసం ఫోన్ చేశారా? అనే దానిపైనే చర్చ నడుస్తోంది. ఇరాన్‌కు రష్యా సపోర్ట్ చేస్తుందని ఆరోపించిన అమెరికా.. ఇప్పుడు ఆ ధేశ అధ్యక్షుడికే ఫోన్ చేసి మాట్లాడాల్సిన అవసరం ఏమిటి అనేది మరొక ప్రశ్న. తాడోపేడో తేల్చుకుందామని స్థితిలో ఉన్న ఇరాన్.. ఇప్పుడు ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తోంది. ట్రంప్‌కు ఏదో రకంగా చెప్పి యుద్ధాన్ని ఆపొచ్చు.. కానీ ఇరాన్ ఎవరు చెబితే వింటుంది అనేది మాత్రం ప్రపంచ నాయకులకు సవాల్‌గా మారింది. ఒకవేళ అమెరికా అనుమానపడుతున్నట్లే అణ్వాయుధాలను ఇరాన్ తయారు చేసే పనిలో ఉంటే మాత్రం అది ప్రపంచానికి ముప్పుగానే చెప్పొచ్చు.

# అరుదైన ఈ రైల్వే స్టేషన్ గురించి తెలుసా?



**మ**నకు ఇప్పుడు రైలు ప్రయాణం ఎంతో ఈజీ, అసలు రైలు ప్రయాణమంటేనే సౌఖ్యవంతమైన జర్నీగా భావిస్తాం. ఎటువంటి ఇబ్బంది లేకుండా హాయిగా ప్రయాణం చేయొచ్చనేది మనకు తెలిసిన విషయం. అయితే రైలు.. నది ఒడ్డున ఆగితే పరిస్థితి ఏమిటి.. ప్రయాణికులు ఎలా దిగి గమ్యస్థానాలకు వెళతారు?, ఈ తరహా పరిస్థితులు కూడా ఉంటాయా?, అంటే ఉన్నాయి అనక తప్పదు.

పూర్వకాలంలో నది ఒడ్డున ఆగే రైలు.. ఆపై పడవల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరే సంఘటనలు కూడా ఉన్నాయట. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో ఘాజీపూర్‌లో తారీ ఘాట్ రైల్వే స్టేషన్ ఇందుకు నిదర్శనం. గంగా నదిపై ప్రయాణించే రైలు తారీ ఘాట్ రైల్వే స్టేషన్‌లో నది ఒడ్డు వరకే ట్రాక్ ఉంటుంది. దాంతో ప్రయాణికులు ఒడ్డున దిగి పడవల్లో వారి స్థానాలకు వెళ్లేవారు. ఇది కాస్త ఇబ్బందిగా అనిపించినా

ఇక్కడ రైలు ట్రాక్ నది ఒడ్డునే ముగుస్తుంది, ఈ స్టేషన్ బ్రిటిష్ కాలంలో నిర్మించబడింది. అప్పట్లో గంగపై పెద్ద రైల్వే బ్రిడ్జ్ లేకపోవడంతో, రైలు మార్గం ఇక్కడే ఆగిపోయేది. ప్రయాణికులు రైలు దిగిన తర్వాత పడవల ద్వారా గంగాను దాటి తమ ప్రయాణాన్ని కొనసాగించాల్సి వచ్చేది. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు గంగానదిపై గంగానదిపై రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయింది. తారీ ఘాట్ స్టేషన్ ప్రాముఖ్యత తగ్గిపోయింది, కానీ ఇది చారిత్రక గుర్తుగా నిలిచింది. భారత రైల్వే చరిత్రలో అరుదైన ఉదాహరణగా నిలిచిపోతోంది.

గతంలో స్టేషన్ ఎంత ఉత్సాహంగా ఉండేదో ఇక్కడ అనుభవాలను ఎదుర్కొన్న వారిని పలకరిస్తే అర్థమవుతుంది. తారీ ఘాట్ వైభవం, టీ దుకాణాలు, పడవల కోసం వేచి ఉండటం ఇవన్నీ తలుచుకుంటే తమ కళ్లలో మెరుపులు తీసుకొస్తాయని ఓ వృద్ధుడు స్పష్టం చేశాడు.

# యుద్ధం ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

మార్కెటింగ్ నిరోధానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఆ మేరకు జిల్లాల వారీగా కలెక్టర్లు ఇప్పటికే రంగంలోకి దిగారు. తమ పరిధిలోని ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. సిలిండర్ల పంపిణీని రేషనలైజేషన్ చేస్తున్నట్లు సమాచారం.

**దీని ప్రభావం ఇతర రంగాలపై ఎలా ఉంటుంది?**

హోటళ్లు, రెస్టారెంట్లకు, పర్యాటక రంగానికి ముడిపడి ఉంటుందనేది నిర్వివాదాంశం. పర్యాటక ప్రదేశాల్లో హోటళ్లు మూతపడితే.. ఆ ఇబ్బందులు తీవ్రంగా ఉంటాయి. పట్టణ, నగర ప్రాంత పర్యాటక ప్రదేశాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.

**ఆటో ఎల్‌పీజీ**

మహానగరాల్లో ఇప్పుడు ఆటో ఎల్‌పీజీ స్థానాన్ని అధికస్థాయిలో సీఎన్‌జీ ఆక్రమించింది. అయినప్పటికీ వేల సంఖ్యలో ఆటోరిక్షాలు ఇప్పటికీ ఆటో ఎల్‌పీజీపైనే ఆధారపడ్డాయి. గత నెలలో ఆటో ఎల్‌పీజీ ధర లీటరుకు 55 రూపాయల వరకు ఉంది. మూడ్రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధరను పెంచడంతో ఇప్పుడు ఆటో ఎల్‌పీజీ ధర 63 రూపాయలకు చేరుకుంది. ఎల్‌పీజీ బంకుల్లో కూడా షార్టేజీ భయంతో ఆటోరిక్షాలు, కార్లు క్యూకడుతున్న పరిస్థితులు ఎల్‌పీజీ బంకుల వద్ద కనిపిస్తోంది.

**తీవ్రస్థాయిలో గ్యాస్ కొరత మూతపడుతున్న హోటళ్లు**

**మరెంత కాలం సంక్షోభం?**

పశ్చిమాసియాలో పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌పీజీ ఇంధన సరఫరా చైన్‌కు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి వద్ద నౌకలు స్తంభించిపోయాయి. అటుగా వచ్చే నౌకలను ఇరాన్ టార్గెట్‌గా చేసుకుంటోంది. అయితే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం రేషనలైజేషన్ ద్వారా పంపిణీపై దృష్టి సారించేలా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. కమర్షియల్ ఎల్‌పీజీ విషయాన్ని పక్కనపెడితే.. డొమెస్టిక్‌తోపాటు.. ఆస్పత్రులు, స్కూళ్లు, హాస్టళ్ల విషయంలో గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇక హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర పరిశ్రమలకు అవసరమయ్యే ఎల్‌పీజీ సరఫరాకు సంబంధించి ఆయిల్ కంపెనీలకు సంబంధించిన ముగ్గురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర పెట్రోలియం శాఖ ఇదివరకే ఎక్స్‌లో ట్వీట్ చేసింది.

భారత్‌లో ఎల్‌పీజీ డిమాండ్

ఒకప్పటితో పోలిస్తే.. భారత్‌లో ఎల్‌పీజీ డిమాండ్ చాలా పెరిగిందని చెప్పవచ్చు. ఉజ్వల వంటి పథకాలతో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై పేదలకు సిలిండర్లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే.. అంతకు ముందు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు దీపం పేరుతో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి కూడా గ్యాస్ సిలిండర్లు ఇచ్చేలా పథకాలు కొనసాగాయి. మొత్తానికి కమర్షియల్, డొమెస్టిక్ కలిపి దేశంలో ఏటా 31.3 మిలియన్ టన్నుల ఎల్‌పీజీ వినియోగం జరుగుతోంది. ఇందులో 87 శాతం డొమెస్టిక్ వినియోగమే కావడం గమనార్హం. మిగతా 13 శాతంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఆటో ఎల్‌పీజీ వినియోగం ఉంటుంది.

**దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తి ద్వారా కొరతను అధిగమించలేమా?**

భారతదేశ ఎల్‌పీజీ అవసరాలు తీరాలంటే 62 శాతం మేర దిగుమతులు తప్పనిసరి. మిగతా 38 శాతం మాత్రమే ప్రస్తుతం మన వద్ద ఉత్పత్తి అవుతుంది. హోర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు తగ్గితే.. వెను వెంటనే మన దేశానికి దిగుమతి కావాల్సిన ఎల్‌పీజీ అందుతుందని కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ చెబుతోంది.

# అదంతా అసత్యం...

(మొదటి పేజీ తరువాయి)

తేల్చిచెప్పింది. వాస్తవాలను వక్రీకరించి రాశారని పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. దర్యాప్తులో భాగంగా నిందితుడి ఇంటి వద్ద, ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా మరో 555.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులు బయటపడ్డాయని, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటనలో తెలిపింది. మరోవైపు.. పోలీసు కస్టడీ సమయంలో 76 గ్రాముల బంగారు ఆభరణాలతోపాటు, ప్రముఖ జ్యూవెలరీ దుకాణాల్లో బంగారం మార్పిడి చేసిన ఇన్వాయిస్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. దర్యాప్తులో భాగంగా 12 మంది సాక్షులను విచారించి, అన్ని ఆధారాలతో పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు చెప్పింది. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలో ఉందని తదుపరి విచారణ ఏప్రిల్ 13న జరగనుందని తెలిపింది.

ఈ చోరీ, అరెస్టుకు సంబంధించిన విషయాలను అన్ని ప్రసార మాధ్యమాల్లోనూ కవర్ చేసినట్లు తెలిపింది. అయినప్పటికీ.. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది. పరకామణి ప్రక్రియలో బహుళస్థాయి భద్రత వ్యవస్థ, కఠిన నియంత్రణ, సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేసింది. అసత్య ప్రచారాలు నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## చర్లపల్లి-కామాఖ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

# తెలుగు రాష్ట్రాల రూట్ గైడ్

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయ వర్గాల ప్రయాణీకులకు సరసమైన , అధిక-నాణ్యత సేవను అందించనుందని రైల్వే శాఖ ప్రకటించింది.

నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ రైలు: చర్లపల్లి అస్సాం రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య మధ్య స్లీపర్,జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 2026 మార్చి 13న కామాఖ్య నుండి మొదలవుతుంది. ఈ రైలు తిరునెల్వేలి, కోవిల్‌పట్టి, నెల్లూరు తదితర మార్గాల్లో ఏడు సోదర రాష్ట్రాలకు ప్రవేశద్వారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా భారతదేశంలోని ఈశాన్య ప్రాంతాల వైపు ప్రయాణించే సుదూర ప్రయాణీకులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన , ఖర్చుతో కూడుకున్న ప్రయాణాన్ని కలిగి ఉండటానికి ఇది ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.

**తెలుగులో రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ ఆగుతుంది**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల గూండా సాగే ఈ ప్రయాణంలో, ఈ రైలు శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట్ జంక్షన్, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు , నల్గొండ స్టేషన్లలో రెండు ప్రయాణాల్లోనూ ఆగుతుంది.

# కదిరి లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి ఇవ్వలేదు. రథోత్సవరంలో పాల్గొనవద్దని బీజేపీ నేతలకు టీడీపీ ఎమ్మెల్యే హుకుం జారీ చేశారు. ఇది ఆధిపత్య పోరుకు దారి తీసింది. గత కొన్నేళ్లుగా లక్ష్మీనరసింహ రథోత్సవంలో భక్తులకు విష్ణువర్ధన్ సూచనలు చేస్తూ వస్తున్నారు. దీనికి అడ్డుకట్టవేయాలనే క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్.. ఆ ఉత్సవంలో పాల్గొనవద్దని బీజేపీ నేతలకు హుకుం జారీ చేశారు. ఒకవేళ బీజేపీ నేతలు వస్తే దాడులు చేసేందుకు టీడీపీ శ్రేణులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రభాకర్ రావుకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది.

**కేసు నేపథ్యం ..** ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేశ్ ఫిర్యాదుతో 2023 మార్చి 10న పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఇతరులపై ఐపీసీ, ప్రజా ఆస్తుల విధ్వంసాల నిరోధక చట్టం, ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదైంది. అందులో ఐపీసీలోని 120 బీ (కుట్ర) సెక్షన్‌ను తొలగించినప్పటికీ నిందితులపై ఫోన్ ట్యాపింగ్ అభియోగాలు దాఖలు చేయాలంటే కచ్చితంగా ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్‌లోని సెక్షన్లు వర్తింపజేయాలని న్యాయ నిపుణులు ఉన్నతాధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు అదనపు కస్టడీ, అదనపు ఎస్పీలు నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్న కస్టడీ పిటిషన్లతోపాటు ఈ చట్టాన్ని జోడిస్తూ అదే నెల ఆఖరి వారంలో మెమోను కోర్టులో దాఖలు చేయడంతో ఇది ట్యాపింగ్ కేసుగా మారింది.

**ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు**

ట్యాపింగ్ వ్యవహారంలో తాను పాత్రధారినేనని.. నాటి డీజీపీలుగా, నిఘా విభాగాధిపతులుగా పనిచేసిన అదనపు డీజీపీ పర్యవేక్షణలో ట్యాపింగ్ జరిగినట్లు ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. ట్యాప్ చేస్తున్న నంబర్ల పూర్వాపరాలను డీజీపీతోపాటు చీఫ్ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ, లా సెక్రటరీలతో కూడిన కమిటీ సమీక్షిస్తుందని.. వారి అనుమతితోనే అది జరిగిందని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది.

# ఈ క్షిపణులను ఇరాన్ ధనాధనా వేసిందనుకో

(మొదటి పేజీ తరువాయి)

విమానాలు 40 దాకా ఉన్నాయి. అయితే.. ఇప్పటి వరకు ఇరాన్ తన యుద్ధ విమానాలతో దాడులు జరిపిన దాఖలాలు పెద్దగా లేవు. ఇరాన్ వద్ద భూతలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు పరిమిత సంఖ్యలో ఉన్నాయి. వీటిని కూడా ఇరాన్ ఈ యుద్ధంలో ఇప్పటి వరకు వినియోగించలేదు. అందుకే, అమెరికా వైమానిక దళం ఇరాన్ గగనతలంపై ఆచితూచి ముందుకు సాగుతోంది. ఇరాన్ వద్ద భారీ సంఖ్యలో బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి.

**క్షిపణులపైనే ఆధారపడి యుద్ధ తంత్రం**

యుద్ధంలో ఇరాన్ క్షిపణులనే నమ్ముకుంటోంది. అమెరికా, ఇజ్రాయెల్‌కు సహకరించే దేశాలపై విరుచుకుపడుతోంది. ఇరాన్ దగ్గర 3,000కు పైగా పెద్ద క్షిపణులున్నాయి. వీటిల్లో 27 రకాల బాలిస్టిక్ క్షిపణులను ఆ దేశం ఇప్పటి వరకు వినియోగించినట్లు అంచనా. క్రూయిజ్ క్షిపణులను పెద్దగా వినియోగించిన దాఖలాలు లేవు. షహబ్-1 వంటి క్షిపణుల పరిధి 300 కిలోమీటర్ల దాకా ఉంటుంది. అయితే.. 3,000 నుంచి 4,000 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించే ఖైమ్ వంటి క్షిపణులను ఇరాన్ ఇంకా తన అమ్ముల పొది నుంచి తీయలేదని తెలుస్తోంది. 2,500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా ఉన్న క్రూయిజ్ క్షిపణులు ఇప్పుడు ఇరాన్ శత్రుదేశాల పాలిట ముప్పుగా ఉన్నాయి. వీటిని పావ్, ఖుడ్స్, రాద్ నగరాలను లక్ష్యంగా చేసుకునేలా ప్రయోగించే ప్రమాదాలు లేకపోలేదు. అయితే.. ఇరాన్ వద్ద ఉన్న భారీ బాలిస్టిక్ క్షిపణులు ఇప్పుడు ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. వీటిని ప్రయోగించిన తర్వాత లక్ష్యాన్ని లేదా దిశను మార్చడం సాధ్యం కాదు. హైపర్ సోనిక్ వేగం కారణంగా నిలువరించడం అసాధ్యమేనని తెలుస్తోంది. దిశ, లక్ష్యాన్ని మార్చగలిగే క్రూయిజ్ క్షిపణులను ఇప్పటికీ ఇరాన్ వాడకపోవడంతో.. ఏ క్షణమైనా యుద్ధం మరింతగా ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

**ఇరాన్ క్షిపణుల నిల్వపై అమెరికా దృష్టి**

అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్ ఇప్పుడు ఇరాన్ భూగర్భంలో ఉన్న క్షిపణుల నిల్వపై దృష్టి సారించాయి. అందుకే.. ఇరుదేశాల సైన్యం భూతల దాడులకు సిద్ధమవుతున్నాయి. సరిహద్దుల నుంచి భూతల దాడులను ప్రారంభించకుండా.. క్షిపణుల స్థావరాలుగా భావించే ప్రాంతాల్లో హెలికాప్టర్ల ద్వారా తమ సైన్యాన్ని దింపి, గ్రౌండ్ ఆపరేషన్ నిర్వహించే అవకాశాలున్నట్లు అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనా.. ఇరాన్ తన అమ్ములపొదిలోని క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించకముందే.. వాటిని గుర్తించి, ధ్వంసం చేయాలని అమెరికా అడుగులు వేస్తోంది.

# ఏఎస్ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**'హానరింగ్ ది వారియర్ విత్ ఇన్' థీమ్‌తో ఘనంగా నిర్వహణ**

**తాడేపల్లిగూడెం:** స్థానిక ఏఎస్ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ మరియు ఉమర్ అలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "హానరింగ్ ది వారియర్ విత్ ఇన్"అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవ, మహిళా చైతన్యం ప్రతిబింబించేలా రోజంతా వివిధ కార్యక్రమాలు కొనసాగాయి.

**నాలుగు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు**

ఉదయం సెషన్‌లో భాగంగా బల్లిపాడు, పైడిపర్రు, అత్తిలి మరియు రేలంగి గ్రామాల్లో ఏకకాలంలో ఉచిత మహిళా ఆరోగ్య అవగాహన మరియు హోమియోపతి వైద్య శిబిరాలను నిర్వహించారు. కాలేజీ సిబ్బంది, విద్యార్థులు వందలాది మంది గ్రామీణ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలు చేశారు. ముఖ్యంగా హెచ్‌బి , షుగర్, థైరాయిడ్ మరియు లిపిడ్ ప్రొఫైల్ వంటి పరీక్షలను నామమాత్రపు ధరకే అందించి, మహిళల్లో ఆరోగ్య స్పృహ కల్పించారు.

**'ఐడబ్ల్యూడీ క్యాంపస్ అంబాసిడర్ల' నియామకం**

మధ్యాహ్నం కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎంపికైన 'ఐడబ్ల్యూడీ క్యాంపస్ అంబాసిడర్లకు' అతిథులు గౌరవ సూచికగా 'వైట్ స్కార్ఫ్‌లు' అందజేశారు. వీరు క్యాంపస్‌లో మహిళా భద్రత, న్యాయం మరియు చైతన్యం కోసం ప్రతినిధులుగా వ్యవహరిస్తారని కళాశాల యాజమాన్యం తెలిపింది.

**అతిథుల ప్రసంగాలు:**

ముఖ్య అతిథి శ్రీమతి ఆకుల రామకుమారి మాట్లాడుతూ, మహిళలు ధైర్యం, ఓర్పుతోనే విజయం సాధించగలరని పేర్కొన్నారు. "కష్టాలను తట్టుకుని నిలబడినప్పుడే మహిళలకు అసలైన గుర్తింపు, స్వయం సమృద్ధి లభిస్తాయి. భావి తరాలు ఈ పోరాట పటిమను అలవర్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. శ్రీమతి ఆకుల విమల, డాక్టర్ వి. శోభారాణి వృత్తిపరమైన విలువలు, క్లినికల్ లీడర్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. శ్రీమతి కె. మంజుల, డాక్టర్ శ్రీత మహిళలకు ఉండాల్సిన చట్టపరమైన అవగాహన, మానసిక స్థైర్యంపై ప్రసంగించారు. క్రీడా రంగంలో రాణిస్తున్న శ్రీమతి గోపిశెట్టి ధనలక్ష్మి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.

**ఘనంగా ముగింపు**

కార్యక్రమం చివరలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం 'ఏఎస్ఆర్ కమిట్‌మెంట్ వాల్'పై సంతకాలు చేసి మహిళా గౌరవాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. చివరగా ఏఎస్ఆర్ గారి విగ్రహం వద్ద శాంతికి, విముక్తికి చిహ్నంగా పావురాలను గాలిలోకి ఎగురవేశారు.

# మళ్లీ వచ్చేసింది పారా మోటార్

**విశాఖపట్నం, , విశాఖసమాచారం:** సాగర్‌నగర్, రుషికొండ తీరంలో పారామోటార్ విన్యాసాలను పునఃప్రారంభించారు. కూటమి ప్రభుత్వం పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో గోవా, పుదుచ్చేరిల్లో అందుబాటులో ఉండే ఈ పారామోటార్ విన్యాసాలను ఏపీలో తొలిసారిగా రుషికొండ బీచ్‌లో టూరిజం అధికారులు ప్రవేశపెట్టారు. ఏపీటీడీసీ అనుమతితో ఓ ప్రైవేటు సంస్థ గతేడాది నవంబర్ నుంచి రుషికొండ బీచ్‌లో పారామోటార్ విన్యాసాలను ప్రారంభించింది. ఒప్పంద గడువు ముగింపు, తదితర కారణాల దృష్ట్యా ఈ ఏడాది ఫిబ్రవరిలో వీటిని నిలిపివేశారు. పర్యాటకంగా రుషికొండ బీచ్ పరిసరాల ప్రాధాన్యత దృష్ట్యా ఎట్టకేలకు పునఃప్రారంభానికి అధికారులు సంకల్పించారు. సంబంధిత బ్రోచర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విహాంగ్ అడ్వెంచర్స్ సీఈవో కెప్టెన్ సూర్యతేజ ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని భద్రతా చర్యల నడుమ పారామోటార్ విన్యాసాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. టికెట్ ధర ఎంతంటే..: ఒక్కొక్కరికి(పిల్లలు, పెద్దలకు) టికెట్ ధరను రూ.3 వేలుగా నిర్ణయించారు. ఐదు కిలోమీటర్ల దూరం వరకు విన్యసించవచ్చు. కనీసం ఐదేళ్ల వయసు ఉండాలి. వీటికి టికెట్లు ఇవ్వడానికి రుషికొండ బీచ్‌లోని



హెలిప్యాడ్ వద్ద రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. సమయం: ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వారంలో అన్ని రోజులు అందుబాటులో ఉంటుంది. రక్షణ చర్యలు: మొత్తం 4 పారా మోటార్లు ఉన్నాయి. ఒక్కో దానికి ఒక్కో పైలట్ ఉంటారు. నిపుణులు, సహాయక సిబ్బంది 10 మంది వరకు ఉంటారు. వీరు ప్రతి ట్రిప్‌నకు పారా మోటారును పరిశీలిస్తారు. భద్రత పరంగా అన్నీ సవ్యంగా ఉన్నట్లు నిర్ధారణ అయితేనే విన్యాసాలకు పంపిస్తారు.

# పర్యావరణ పరిరక్షణ.. వినూత్న ఆలోచన



**విశాఖపట్నం, విశాఖసమాచారం:** విశాఖపట్నం, వినూత్న ఆలోచనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ సభ్యులు. వివిధ వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తున్న గోపాలపట్నానికి చెందిన 40 మంది ఆ ఫౌండేషన్‌లో సభ్యులుగా ఉండటం విశేషం. వారు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తుండటంతో పలువురి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

**1 బాక్సు ఛాలెంజ్..:** 'బాక్సు ఛాలెంజ్' కాన్సెప్ట్‌లో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని మాంస దుకాణాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేసే వినియోగదారుడు స్టీల్‌బాక్సును తెచ్చుకుంటే దుకాణదారుడు రూ.20 తగ్గించేలా ఒప్పించారు. అలాగే ఇళ్ల నుంచి బాక్సులు తెచ్చుకునే వారికి అల్పాహార దుకాణాల్లో ఎక్స్‌ట్రా చెట్నీలు, సాంబారు అందించేలా నిర్వాహకులతో మాట్లాడారు.

**2 కంచం తెచ్చుకో..** వస్త్రసంచి పుచ్చుకో..: శుభకార్యాలు.. ఉత్సవాల్లో భోజనాలకు ఎక్కువగా ప్లాస్టిక్ పేపర్లు, ప్లేట్లు, గ్లాసులు వాడుతుంటారు. దీనివల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ 'కంచం తెచ్చుకో.. వస్త్ర సంచి పుచ్చుకో' పేరుతో ఈ శుభకార్యాలకు స్టీల్ కంచాలు, స్టీల్ గ్లాసులు తెచ్చుకుని భోజనాలకు హాజరయ్యే వారికి రూ.50 విలువ చేసే వస్త్ర సంచులు బహుమతిగా అందిస్తున్నారు.

**3 మొక్క నాటండి..** ప్రకృతిని కాపాడండి..: జన్మదినం, పెళ్లిరోజు, ఇతర శుభకార్యాల్లో ప్లాస్టిక్ బహుమతులకు బదులు పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేయాలని అవగాహన కల్పిస్తున్నారు. అలాగే మిద్దెతోటలు పెంచే వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. వారికి అవసరమైన విత్తనాలు, మొక్కలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

**4 కిచెన్ గార్డెన్..:** పాఠశాలల్లో పొలంబడి పేరుతో కిచెన్ గార్డెన్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు విత్తన బంతుల తయారీ నేర్పిస్తున్నారు. పాఠశాలల్లోని ఖాళీ ప్రదేశాల్లో వంగ, టమాటా, చిక్కుడు, బీర, ఆకుకూరలు వంటి విత్తనాలను నాటిస్తూ.. సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకే అప్పగిస్తున్నారు.

**5 వర్షపు నీరు ఒడిసిపట్టు..:** 'వర్షపు నీరు ఒడిసిపట్టు' కార్యక్రమంతో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సొంత నిధులతో ఇంకుడుగుంతలు తీసే కార్యక్రమం చేపట్టారు. కొత్తగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే యజమానులు ఇంకుడు గుంతలు తీసేలా ప్రోత్సహిస్తున్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

# భక్తురాలి ఆభరణాల అపహరణ కేసులో అరెస్టు

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** విద్యాధరపురం, దుర్గగుడిలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తురాలి హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాలు అపహరణ కేసులో విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన పాత నేరస్థురాలిని వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 6న హైదరాబాద్ మాదాపూర్‌కు చెందిన సుష్మ కుటుంబ సభ్యులతో కలిసి గుంటూరులో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. తిరిగి వెళ్తున్న క్రమంలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి వెళ్లారు. క్యూలైన్లో వెళ్తుండగా వారి వెనక ఉన్న పాత నేరస్థురాలు బ్యాగ్‌పై చున్నీ వేసి లోపల ఉన్న ఆభరణాల పర్సు చోరీ చేసింది. దర్శనం చేసుకుని బయటకు వచ్చిన తర్వాత బ్యాగ్ జిప్ తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి బ్యాగ్‌ను పరిశీలించగా.. ఆభరణాల పర్సు కనిపించలేదు. చోరీకి గురైనట్లు గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ సీఐ గుణరామ్, క్రైం ఎస్సై రఘునాథ్ స్పందించి సీసీ కెమెరాలను పరిశీలించారు. సుష్మ వెనుకే నిల్చోని ఉన్న మహిళ చున్నీ సాయంతో బ్యాగ్‌లోని పర్సు చోరీ చేసినట్లు గుర్తించారు. ఆ మహిళపై హడావుడిగా మల్లికార్జున మహా మండపం మెట్లు దిగడం, క్యూలైన్లో వ్యతిరేక దిశలో మెయిన్ రోడ్డుపైకి వచ్చి హడావుడిగా ఆటో ఎక్కి స్థానిక మహేశ్వరి లాడ్జికి వెళ్లింది. ఈ క్రమంలో మెయిన్ రోడ్డుపై ఉన్న సీసీ కెమెరాల్లో ఆమె ఫోటో క్లియర్‌గా వచ్చింది. ఆ ఫోటోను న్యాట్‌గిడ్‌కు ఇవ్వడంతో నిందితురాలి ఫోను నంబరు, ఆచూకీ వివరాలు లభ్యమయ్యాయి. రెండు రోజుల వ్యవధిలో నిందితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై పాత కేసులు కూడా వెలుగు చూశాయి. చోరీ జరిగిన 129 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేసే ప్రయత్నంలో ఉన్నారు.నిందితురాలి ఫోను నంబరు, ఆచూకీ వివరాలు లభ్యమయ్యాయి. రెండు రోజుల వ్యవధిలో నిందితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.రికవరీ చేసే ప్రయత్నంలో ఉన్నారు.నిందితురాలి ఫోను నంబరు, ఆచూకీ వివరాలు లభ్యమయ్యాయి. రెండు రోజుల వ్యవధిలో నిందితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ – I
విశాఖపట్నం వద్ద

**EA No. 55/2023 in C.C. No.221/2020**

**మధ్య:**
ధనంజయ్ కుమార్ ..... డిక్రీదారు / ఫిర్యాదుదారు (DHR/Complainant)

**వర్సెస్**
M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్
మరియు మరి ఇద్దరు ... ప్రతివాదులు / జడ్జ్మెంట్ డెబ్టర్లు (JDR/Opposite Parties)

**TO,**

1. **M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్**, దాని మేనేజింగ్ పార్ట్నర్ **పాలూరి చిదంబర కలి ప్రసాద్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
2. **పాలూరి చిదంబర కలి ప్రసాద్**, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
3. **M/s రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని మేనేజింగ్ డైరెక్టర్ **పి.వి. అంజని కుమార్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, సైట్ ఆఫీస్: హౌస్ నం.3, సర్వే నం.334, ఈ. బొనంగి గ్రామం, పరవాడ మండలం, విశాఖపట్నం – 531021.

**నోటీసు**

గౌరవనీయులైన ఫోరం **C.C. No.221/2020** లో **30-06-2023** తేదీన ఇచ్చిన ఆదేశాల ప్రకారం మొత్తం రికవరీ చేయుటకును మరియు నష్టపరిహారం పొందుటకును మీపై పై పేర్కొన్న **EA No.55/2023** దాఖలు చేయబడినదని, ఈ వ్యవహారాన్ని **26-03-2026** తేదీకి విచారణకు వాయిదా వేసినదని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయబడుచున్నది.

అందువలన మీరు **26-03-2026** తేదీన ఉదయం **10.30 గంటలకు** పై పేర్కొన్న కమిషన్ సమక్షంలో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలసిందిగా సూచించబడుచున్నది. మీరు హాజరు కాకపోతే, ఈ వ్యవహారాన్ని **మీ గైర్హాజరీలో** (Ex-parte) తీర్మానించబడును.

విశాఖపట్నం
తేదీ: 09-03-2026

AVCN NAGESWARA RAO
A PADMA VANDITHA
**DHR/ఫిర్యాదుదారు తరపు న్యాయవాది**

గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ – I
విశాఖపట్నం వద్ద

**EA No. 54/2023 in C.C. No.219/2020**

**మధ్య:**
పుష్ప కుమారి ..... డిక్రీదారు / ఫిర్యాదుదారు (DHR/Complainant)

**వర్సెస్**
M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్
మరియు మరి ఇద్దరు ..... ప్రతివాదులు / జడ్జ్మెంట్ డెబ్టర్లు (JDR/Opposite Parties)

**TO,**

1. **M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్**, దాని మేనేజింగ్ పార్ట్నర్ **పాలూరి చిదంబర కలి ప్రసాద్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
2. **పాలూరి చిదంబర కలి ప్రసాద్**, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
3. **M/s రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని మేనేజింగ్ డైరెక్టర్ **పి.వి. అంజని కుమార్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, సైట్ ఆఫీస్: హౌస్ నం.3, సర్వే నం.334, ఈ. బొనంగి గ్రామం, పరవాడ మండలం, విశాఖపట్నం – 531021.

**నోటీసు**

గౌరవనీయులైన ఫోరం **C.C. No.219/2020** లో **30-06-2023** తేదీన ఇచ్చిన ఆదేశాల ప్రకారం మొత్తం రికవరీ చేయుటకును మరియు నష్టపరిహారం పొందుటకును మీపై పై పేర్కొన్న **EA No.54/2023** దాఖలు చేయబడినదని, ఈ వ్యవహారాన్ని **26-03-2026** తేదీకి విచారణకు వాయిదా వేసినదని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయబడుచున్నది.

అందువలన మీరు **26-03-2026** తేదీన ఉదయం **10.30 గంటలకు** పై పేర్కొన్న కమిషన్ సమక్షంలో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలసిందిగా సూచించబడుచున్నది. మీరు హాజరు కాకపోతే, ఈ వ్యవహారాన్ని **మీ గైర్హాజరీలో** (Ex-parte) తీర్మానించబడును.

విశాఖపట్నం
తేదీ: 09-03-2026

AVCN NAGESWARA RAO
A PADMA VANDITHA
**DHR/ఫిర్యాదుదారు తరపు న్యాయవాది**

గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ – I
విశాఖపట్నం వద్ద

**EA No. 36/2023 in C.C. No.151/2020**

**మధ్య:**
బుర్ర లక్ష్మీ నారాయణ ..... డిక్రీదారు / ఫిర్యాదుదారు (DHR/Complainant)

**వర్సెస్**
M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్
మరియు మరి ఇద్దరు ..... ప్రతివాదులు / జడ్జ్మెంట్ డెబ్టర్లు (JDR/Opposite Parties)

**TO,**

1. **M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్**, దాని మేనేజింగ్ పార్ట్నర్ **పాలూరి చిదంబర కలి ప్రసాద్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
2. **పాలూరి చిదంబర కలి ప్రసాద్**, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లేవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
3. **M/s రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని మేనేజింగ్ డైరెక్టర్ **పి.వి. అంజని కుమార్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, సైట్ ఆఫీస్: హౌస్ నం.3, సర్వే నం.334, ఈ. బొనంగి గ్రామం, పరవాడ మండలం, విశాఖపట్నం – 531021.

**నోటీసు**

గౌరవనీయులైన కమిషన్ **C.C. No.151/2020** లో **17-04-2023** తేదీన ఇచ్చిన ఆదేశాల ప్రకారం మొత్తం రికవరీ చేయుటకును మరియు నష్టపరిహారం పొందుటకును మీపై పై పేర్కొన్న **EA No.36/2023** దాఖలు చేయబడినదని, ఈ వ్యవహారాన్ని **26-03-2026** తేదీకి విచారణకు వాయిదా వేసినదని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయబడుచున్నది.

అందువలన మీరు **26-03-2026** తేదీన ఉదయం **10.30 గంటలకు** పై పేర్కొన్న కమిషన్ సమక్షంలో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలసిందిగా సూచించబడుచున్నది. మీరు హాజరు కాకపోతే, ఈ వ్యవహారాన్ని **మీ గైర్హాజరీలో** (Ex-parte) తీర్మానించబడును.

విశాఖపట్నం
తేదీ: 09-03-2026

AVCN NAGESWARA RAO
A PADMA VANDITHA
**DHR/ఫిర్యాదుదారు తరపు న్యాయవాది**

# కలల గూడు పట్టలేదు గోడు



**విశాఖపట్నం, విశాఖసమాచారం:** మాధవధార రోడ్డుపై ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరైతే వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చేస్తారో వాడే హీరో. అటువంటి వ్యక్తులను 'రాహ్ వీర్' పురస్కారంతో కేంద్రం ప్రత్యేకంగా సన్మానిస్తోంది. వీరి సేవలను గుర్తించి తాజాగా ప్రోత్సాహకాన్ని భారీగా పెంచింది. క్షతగాత్రులకు ఉచిత వైద్యం అందించాలని ఆసుపత్రులను ఆదేశించింది. ఆ గంట కీలకమని..: క్షతగాత్రులను గంటలోపు ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడొచ్చు. దాన్నే గోల్డెన్ అవర్ అంటారు. దీనిపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో కళ్ల ముందు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా రక్షించడానికి ముందుకు రావడం లేదు. పోలీసు కేసులు, విచారణ, స్టేషన్ చుట్టూ తిరగడం వంటి తలనొప్పులు ఎందుకని పట్టించుకోవడం లేదు. ఈ కారణంగా బాధితులను ఆసుపత్రికి తరలించే ప్రక్రియ ఆలస్యమై చాలా మంది మృత్యువాత పడుతున్నారు. దీనికి పరిష్కారంగా కేంద్రం 'రాహ్ వీర్' పథకాన్ని అమలులోకి తెచ్చింది. ప్రాణాలు నిలిపితే..: రోడ్డు ప్రమాద క్షతగాత్రులను గోల్డెన్ అవర్‌లోగా ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేలా కృషి చేసినట్లు వైద్యులు, పోలీసులు ధ్రువీకరిస్తే సదరు వ్యక్తికి రూ.25 వేల నగదు ప్రోత్సాహం అందించనున్నారు. గతంలో రూ.5 వేలు ఉండగా దీన్ని భారీగా పెంచారు. తీవ్రంగా గాయపడిన వారిని ఏ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లినా ఎటువంటి షరతులు లేకుండా రూ.1.50 లక్షల వైద్యం అందించాలి. ఈ మొత్తం కేంద్రమే ఆసుపత్రికి అందించనుంది. అతనే స్ఫూర్తి.. కొద్ది రోజుల కిందట ఎండాడలో రోడ్డు ప్రమాదం జరగ్గా.. అటవీశాఖలో ఎఫ్ఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న బిర్లంగి రామ్‌నరేష్ వెంటనే స్పందించి క్షతగాత్రుడ్ని తన వాహనంలోనే గీతం ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సత్వరం చికిత్స అందించడంతో ప్రాణాలు నిలిచాయి. క్షతగాత్రులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి. దీన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని' జిల్లా ఉప రవాణాశాఖ అధికారి ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.

# నిబంధనల ఉల్లంఘన పబ్, రిసార్ట్ సీజ్

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** కొమ్మాది: కోస్టల్ రెగ్యులేటరీ జోన్ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినందుకు గాను భీమిలి బీచ్ రోడ్డులోని 'విరాగో పబ్', తొట్లకొండ సమీపంలోని 'శాంక్టమ్ బీచ్ రిసార్టు'లను జీవీఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. హైకోర్టు ఆదేశాలు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సూచనల మేరకు డీసీపీలు హరిదాస్, వెంకటేశ్వరరావు, ఏసీపీలు రామకృష్ణ, శాస్త్రి నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. తీర ప్రాంతాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ నుంచి ముందుగా అనుమతులు పొందాలి. అయితే ఈ రెండు రిసార్టుల యాజమాన్యాలు ఎటువంటి ఎన్‌వోసీ, జీవీఎంసీ అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలను నిర్మించి, యథేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నాయి. విరాగో పబ్‌కు అనుమతులిచ్చేందుకు అథారిటీ ఇప్పటికే నిరాకరించినప్పటికీ..నిర్మాణాలను కొనసాగించడం గమనార్హం. కోర్టు ఆదేశాలతో చర్యలు : ఈ అక్రమ నిర్మాణా లపై పలువురు హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేయడంతో.. కోర్టు విచారణ చేపట్టి నివేదిక కోరింది. నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా తేలడంతో కోర్టు వీటిని సీజ్ చేయాలని ఆదేశించింది. ఇందులో భాగంగా విరాగో పబ్‌లోని 7 గదులు, స్విమ్మింగ్ పూల్, డైనింగ్ హాల్‌ను, అలాగే శాంక్టమ్ రిసార్టులోని గదులు, బార్ అండ్ రెస్టారెంట్, జనరేటర్ రూములను అధికారులు సీజ్ చేశారు. శాంక్టమ్ రిసార్టుకు టూరిజం శాఖ అనుమతులు ఉన్నాయని యాజమాన్యం అధికారులతో వాదనకు దిగింది. అయితే ఈ నిర్మాణాలకు అనుమతులు లేని కారణంగానే చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు.

# 108 సేవలకు సుస్తీ

**విశాఖపట్నం, విశాఖసమాచారం:** కమహారాణిపేట: పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలిచే 108 వాహనాలకు సుస్తీ చేసింది. జిల్లాలో ఈ సేవలపై గత కొద్ది నెలలుగా ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఫోన్ చేసిన గంటల తరబడి వాహనాలు అందుబాటులోకి రావడం లేదన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో వైద్యం అందడం ప్రాణరక్షణకు కీలకం. కానీ, అంబులెన్సుల జాప్యం వల్ల ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరమ్మతుల సాకుతో మూలకే.. జిల్లాలో ప్రస్తుతం 15 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే, వీటిలో చాలా వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. వీటిని సకాలంలో బాగు చేసి రోడ్డుపైకి తీసుకురావడంలో సంబంధిత సంస్థలు విఫలమవుతున్నాయి. నగరంలోని ఒక ప్రైవేట్ షెడ్డులో ఈ వాహనాలను రిపేరు కోసం ఉంచుతున్నారు. వారు ఎప్పుడు బాగు చేసి ఇస్తే అప్పుడే ఆ వాహనం అందుబాటులోకి వస్తోంది. ఈ జాప్యాన్ని అరికట్టడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిర్వీర్యమవుతున్న అపర సంజీవని 2005లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని, గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరింత మెరుగుపరుస్తూ 1088 వాహనాలను ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సేవల నిర్వహణ గాలికి వదిలేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం భవ్య నిధి ఆధ్వర్యంలో ఈ సేవలు నడుస్తున్నాయి. విశాఖలో ఉన్న 16 అంబులెన్సుల్లో ఒకటి రిజర్వుగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం సేవలు ఆశించిన స్థాయిలో అందడం లేదు. పేదల జేబులకు చిల్లులు. 108 వాహనం సకాలంలో రాకపోవడంతో అత్యవసర స్థితిలో ఉన్న పేద రోగులు ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

# ప్రోటోకాల్ పాటించని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులను త్రోసి పుచ్చి తనకు ఇష్టం వచ్చిన వారిని పార్టీలో ప్రాతినిధ్యం

**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. రాష్ట్రంలో తెలుగుదేశం. భారతీయ జనతా పార్టీ. జనసేన పార్టీ ఈ మూడు పార్టీలు మూడు ఇంజిన్లు కూటమి ప్రభుత్వం పాలన జరుగుతుంది అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉందని గర్వంతో అహంకారంతో తనకు తిరిగే లేదని గర్వించే సీనియర్ నాయకులను విడిచిపెట్టి తనకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహారం చేయడం చాలా విడ్డూరంగా ఉందని అనంతగిరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు ఏపీఎస్ఆర్టీసీ విజనగరం జోనల్ చైర్మన్ సియారి దొన్ను దొర జన్మదిన వేడుకలు తెలుపుటకు బయలుదేరిన అనంతగిరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వారి ఫోటోలు ఫ్లెక్సీలపై వేయించకుండా విడిచి పెట్టినందుకు నిరాశ చెందుతూ బయలుదేరిన వారు కూడా వెనుతిరి గారు పార్టీని ఎంతో కష్టపడి ముందుకు నడిపిస్తున్న పార్టీ చైర్మన్ గారు అనంతగిరి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పరిస్థితి ఈ విధంగా ఉంది వాటిని కట్టుబడి కష్టపడి బలోపేతానికి పని చేయకుండా ఎంతసేపు నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో భూ సెటిల్మెంట్లు భూ దందాలు పైన దృష్టి సారిస్తే పార్టీ మను గడ ఏమైపోవాలి పార్టీ బలపడుతుందా అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సమరెడ్డి గురువులు. మట్టం బుద్ధు. పాంగి భీమన్న. మాజీ ఎంపీటీసీ మోసియా జోకులు. సరదున్ను. కే సుందర్రావు. ఎస్ దుర్ను మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు. మాజీ పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు. మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తడబరికి ఆనందం. ఎం రంజిత్. గమ్మెల రమేష్. పాంగి అర్జున్. నిర్మల. సిహెచ్ రాజకుమార్. బి నర్సన్న. బి ధర్మ. ఎస్ అప్పన్న. సిరికోడి ధర్మ. తదితర సీనియర్ నాయకులు సంతృప్తి వ్యక్తం వ్యక్తం పరిచారు ఈ మండల పార్టీ ప్రెసిడెంట్ ఇదే మనసులో పెట్టి పార్టీని సీనియర్ నాయకులు దూరం పెడితే రాబోయే ఎన్నికల్లో పార్టీకి పుట్టగతులు ఉండవు అని పంది భీమన్న. ఏం రంజిత్. తదితర సీనియర్ నాయకులు



విశాఖ సమాచారమ్

బుధవారం 11-3-2026

# విద్యార్థుల కలలపై తూటా!

తెలంగాణాలో ఇంజినీరింగ్ విద్య ఖర్చులు పెరుగుతుండగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం భవితవ్యంపై అనిశ్చితి నెలకొంది. ఫీజులు లక్షల రూపాయలకు పెరగడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులపై భారీ ఆర్థిక భారం పడుతోంది. రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్య ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రస్తుతం వార్షిక ట్యూషన్ ఫీజులు రూ. 1.10 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉండటం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భారంగా మారుతోంది. నాలుగేళ్ల ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేయడానికి లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయి. ముఖ్యంగా మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ ఫీజులు అందని ద్రాక్షలా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఇటీవల విద్యా కమిషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తొలగించాలని సూచించింది. ఈ సూచన అమలులోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇంకా పూర్తిగా చెల్లించకపోవడం వల్ల కళాశాలలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అనేక సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్‌లో ఉండటం విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు నిర్వహణ ఖర్చులు, మౌలిక వసతుల అభివృద్ధి, అధ్యాపకుల జీతాలు పెరగడం వంటి కారణాలతో ఫీజులు పెంచుతున్నప్పటికీ, ప్రభుత్వం విద్యా ర్థులపై అధిక భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. విద్య పేదవాడి హక్కు కావాలి. అది అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించడంతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సరైన విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది.

# మనం కోల్పోయిన.. సంప్రదాయ ధార!

తెలుగు సాహిత్య లోకంలో మౌనంగా తపించి, మమకారంతో మార్గదర్శనం చేసిన మహనీయుడు ముక్తవరం పార్థసారథి. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవచ్చు. కానీ, ఆయన రచనల్లో నిక్షిప్తమైన ఆలోచనా సంపద మాత్రం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఎనభై ఒక్క ఏళ్ల వయసులో ఆయన తుదిశ్వాస విడవడం సాహితీ ప్రియులందరినీ కలచివేసింది.

పల్లె నుంచి విశ్వసాహిత్య దర్శనం వరకు...

తెలంగాణలోని భువనగిరి ప్రాంతంలో జన్మించిన పార్థసారథి సాధారణ కుటుంబంలో పెరిగినా అసాధారణమైన సాహితీ దృక్పథాన్ని పెంపొందించుకున్నారు.. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలతో పాటు ప్రపంచ సాహిత్యాన్నీ సమానంగా అధ్యయనం చేశారు. ఈ విస్తృత పఠనమే ఆయన రచనలకు పునాదిగా నిలిచింది. ప్రపంచ సాహిత్యంలోని గొప్ప భావజాలాన్ని తెలుగులోకి అనువదించాలన్న తపన ఆయనలో ఎప్పుడూ జీవించింది.

బహుముఖ ప్రతిభాశాలి..

కథ, నవల, విమర్శ, వ్యాస రచన, సాహిత్య చరిత్ర, అనువాదం ఇలా ప్రతి ప్రక్రియలోనూ పార్థసారథి తమదైన ముద్రవేశారు. సాధారణంగా ఒక రచయిత ఒక ప్రక్రియలోనే రాణిస్తారు. కానీ ఆయన మాత్రం అన్ని ప్రక్రియల్లో సమాన నైపుణ్యాన్ని ప్రదర్శించడం విశేషం. ఆయన గద్యం గంభీరంగా ఉండేది. పద ప్రయోగంలో కట్టుదిట్టం, భావ వ్యక్తీకరణలో సరళత ఆయన రచనల ప్రత్యేకతలు. 'మనసులోని చలి' నవలలో మానవ మనస్తత్వంలోని సంఘర్షణలను తాత్త్విక దృష్టితో విశ్లేషించారు. 'కించిర్విషాదం', 'నువ్వా నేనూ–చిన్నారావు', 'రంగుల వల', 'పగిలిన అద్దం', 'నోబెల్ తారలు' వంటి రచనలు ఆయన సాహితీ వైవిధ్యానికి అద్దం పడతాయి..

అనువాదంలో ఆయన ప్రత్యేకత..


ప్రపంచ సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేయడంలో ఆయన చేసిన కృషి అమూల్యం. అమెరికన్ రచయిత జాక్ లండన్ రచించిన 'ది ఐరన్ హీల్' నవలను 'ఉక్కు పాదం' పేరిట ఆయన తెలుగులోకి అనువదించి, వర్గ దోపిడీ స్వరూపాన్ని, సామాజిక అసమానతల నిర్మాణాన్ని తెలుగు పాఠకులకు అర్థమయ్యేలా చేశారు. వివిధ దేశాల కథలను ఎంపిక చేసి 'వంద కథలు', 'కథల వాచకం', '14 దేశాలు , '20 కథలు' వంటి సంకలనాలుగా అందించారు. కొన్ని కథల పుస్తకాలను ప్రజాశక్తి ప్రచురణ సంస్థ ప్రచురించింది.

సామాన్యుడి జీవిత చిత్రకారుడు!

ఆయన కథల్లో సామాన్య మనిషి జీవితం ప్రతిబింబించింది. గ్రామీణ సమాజంలో జరిగే చిన్న చిన్న సంఘటనలను కూడా లోతైన మానసిక విశ్లేషణతో చిత్రించేవారు. 'చిట్టి ఏడుపు', 'ఆ రాత్రి', 'పరువు', 'పాఠం', 'పక్షి', 'నీలికళ్లు', 'వంద కథలు' పాఠకుల మనసుల్లో చెరగని ముద్రవేశాయి. మధ్యతరగతి జీవనశైలిలోని ఆత్మగౌరవం, అట్టడుగు వర్గాల పోరాటం, కుటుంబ బంధాల్లోని సంక్లిష్టతలు – ఇవన్నీ ఆయన కథల్లో సహజంగా మిళితమై ఉంటాయి. అచ్చతెలుగు పదాల వాడకంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారు.. అనవసర విదేశీ పదాల వాడకాన్ని నివారించాలనుకునేవారు. సరళమైన పదాలతోనే లోతైన భావాలను వ్యక్తం చేయగల శక్తి ఆయన సొత్తు. యువ రచయితలను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. తమ రచనలు పంపిన వారికి సూచనలిచ్చి, మార్గదర్శనం చేసేవారు.

ఓ సంప్రదాయ ధారకు ముగింపు!

చివరిగా... ముక్తవరం పార్థసారథి మరణం కేవలం ఒక రచయిత మృతి మాత్రమే కాదు. ఒక ఆలోచనా సంప్రదాయ ధారకు ముగింపు. సంప్రదాయం, ఆధునికత మధ్య సమతుల్యం ఎలా ఉండాలో తన రచనల ద్వారా చూపించిన మార్గదర్శి. ఆయన



చూపిన మార్గంలో ముందుకు సాగడమే ఆ మహనీయునికి నిజమైన నివాళి. ఆయన లేని లోటు భౌతికమైనదే కానీ, ఆయన ఆలోచనలు, రచనలు కాలగర్భంలో కలిసి పోకుండా తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన అభిమానులు, ప్రచురణ సంస్థలు ముందుకు వచ్చి, ఆయన రచనలను ఒక సమగ్ర సంకలనంగా ప్రచురిస్తే ఒక ప్రముఖ తెలంగాణ కవి, రచయితకు, తెలుగు సాహితీ లోకానికి మేలు జరుగుతుంది. మన తెలంగాణ యూనివర్సిటీ, తెలుగు అకాడమీ, తెలంగాణ సారస్వత పరిషత్తు మెదలైన సమోన్నత సంస్థలు, ఇతర తెలుగు భాషా, సాహిత్య సంస్థలు ఈ విషయంలో చొరవ చూపాలని సాహితీ అభిమానుల విజ్ఞప్తి.

**-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**

# చాయ్‌వాలాగా ఐటీ ఉద్యోగి..!

ఐఐటీ విద్యార్థి చాయ్ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. అది కూడా అమెరికాలో. ఈ భారత సంతతి వ్యక్తి కథ నెట్టింట సెన్సేషన్‌గా మారింది. ఈ టెకీ కథ ప్రతి ఒక్కర్ని కదలించడమే కాదు, ఆలోచింపచేసేలా చేసింది.

అతడే చాయ్‌వాలా లేదా చాయ్‌గుయ్‌గా ప్రసిద్ధి చెందిన ప్రభాకర్ ప్రసాద్. బిహార్ పాట్నా సమీపంలోని బార్ అనే చిన్న పట్టణానికి చెందిన ప్రభాకర్ ఈ ఫిబ్రవరి 2025లో టెక్ లేఆఫ్‌లు నేపథ్యంలో అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో చాయ్‌స్టాల్‌ని ప్రారంభించి ఒక్కో టీ కప్పుని రూ. 780లకు విక్రయిస్తున్న అతడి కథ నెట్టింట వైరల్ అవ్వడంతో..ఒక్కసారిగా అతడి బిజినెస్ కూడా లాభాసాటిగా పుంజుకోవడం విశేషం.

ఎక్కడో బిహార్ నుంచి అగ్రరాజ్యం అమెరికాకు ఎలా వలస వచ్చాడంటే.. నిజానికి ప్రభాకర్ కుటుంబం కడు పేదరికంతో ఇక్కట్లు పడుతుండేది. కనీసం దుప్పట్లు కూడా కొనుక్కోలేని దారుణ పరిస్థితి. దాంతో వాళ్లు శీతాకాలం వచ్చిందంటే చాలు వెచ్చదనం కోసం పప్పుబస్తాల కింద నిద్రించేవారట.

ప్రభాకర్ తండ్రి అనేక వ్యాపారాలు చేసినా..ఎందులోనే విజయం సాధించలేకపోయేవాడట. కానీ అతడి తల్లిదండ్రులు విద్య శక్తిని మాత్రం గట్టిగా విశ్వసించేవారట. ఇక ప్రభాకర్ చిన్నతనంలో బిహార్‌లోని ఓ హిందీ పాఠశాలలో చదువుకున్నాడు. అక్కడ ప్రభాకర్ క్లాస్ ఫస్ట్, లీడర్ కూడా. క్రికెట్ దగ్గర నుంచి పాటలు పాడటం వరకు అన్నింట్లోనూ మనోడే ఫస్ట్. అయితే తన సోదరుడు కిడ్నాప్‌కి గురవ్వడంతో తన జీవితం అనూహ్యమైన మలుపులు తిరిగిందని చెబుతున్నాడు.

తన కుటుంబం అకస్మాత్తుగా బీహార్ వదిలి భోపాల్‌కు వెళ్లిపోయింది. ఆ మార్పుని తట్టుకోవడం చాలా కష్టంగా అనిపించింది ప్రభాకర్‌కి. భోపాల్‌లో తోటి విద్యార్థులంతా ఇంగ్లీస్‌లో అనర్గళంగా మాట్లాడంతో..తన ఆంగ్లయాసను చూసుకుని అంత నవ్వేవారంటూ నాటి ఘటనను గుర్తుచేసుకున్నాడు. బిహార్ బోర్డు స్కూల్ నుంచి ఇంగ్లీష్ సీబీఎస్ఈ స్కూల్ వరకు కనీసం ప్రాథమిక పదాలు అర్థమయ్యేవి కాదని చెప్పుకొచ్చాడు. అయితే కష్టపడి ఏదో రకంగా నేర్చుకున్నానని, అలా ఐఐటీ స్క్రీనింగ్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యానని చెప్పుకొచ్చారు.

ఐఐటీ అడ్మిషన్ తన జీవిత గమనాన్ని మార్చిందని చెబుతున్నాడు. ఐఐటీ పూర్తి అయిన వెంటనే 2008లో మొట్టమొదటి ఉద్యోగాన్నిపొందాను, అయితే టెక్ ప్రపంచం నాకెందుకో అంతగా నచ్చలేదు. కోడింగ్ నన్ను ఎప్పుడు ఉత్సాహపరచలేదని అంటున్నాడు. దాంతో అక్కడి కార్పొరేట్ ఒత్తిడి తట్టుకునేందుకు జిమ్‌లో గడుపుతుండేవాడినని, అలా బాడీబిల్డింగ్ తన అభిరుచిగా మారిందని అంటున్నాడు. దాంతో కొత్తగా వేరే ఏదైనా ప్రయత్నించాలనే ఉద్దేశ్యంతో ముంబైకి వెళ్లి మోడలింగ్ ఆడిషన్‌లకు వెళ్తుండేవాడినని చెప్పుకొచ్చాడు.




అలా మోడలింగ్‌లో రాణించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతుండగా అతడి స్నేహితురాలు అమెరికా వెళ్లిపోయింది. దాంతో ప్రభాకర్ కూడా అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. కానీ వీసా రెండుసార్లు తిరస్కరణకు గురైంది. చివరికి 2014లో మాత్రమే ఎంబిఏ చేయడానికి యూఎస్ వెళ్లగలిగానంటూ తన గతాన్ని గుర్తుచేసుకున్నాడు. అయితే అనుకున్నంత అందంగా అమెరికా జీవితం ఉండదు అని తెలుసుకోవడానికి ఎంతో కాలం పట్టలేదు. అక్కడ ఆరోగ్య సమస్యలు, పని ఇబ్బందులు తదితరాలన్నింటిని ఎదుర్కొన్నాడు.

దాదాపు పదేళ్లు అమెరికాలో ఒక నగరం నుంచి మరొక నగరానికి తిరుగుతూనే ఉన్నానని, ఎన్నో కార్పొరేట్ ఉద్యోగాలు కూఅ చేశానని, అయితే తాను లేఆఫ్ వేటుకి గురయ్యానంటూ బాధగా చెప్పుకొచ్చాడు. ఇంతలో తన ఆరోగ్యం కూడా కుదుటపడింది. అయితే నా గమ్యం ఎటు వెళ్తుందో తెలియని ఈ అస్థిరతకు ఎలా చెక్ పెట్టాలా అని ఆలోచిస్తుండగా..ఒక స్నేహితుడి సూచన మేరకు చాయ్‌వాలాగా మారినట్లు చెప్పుకొచ్చాడు. తాను బిహారీ శైలి చాయ్ అమ్ముతూ ఓ వీడియోని నెట్టింట పోస్ట్ చేశాను. ఇది తన వ్యాపార ప్రచారంలో భాగంగా చేశానని, అనుకున్నట్లుగా చాలామందికి ఆ వీడియో చేరువై వ్యాపారం కూడా పుంజుకుందని అంటున్నాడు ప్రభాకర్.

అయితే కార్పొరేట్ జాబ్‌లలో పనిచేస్తున్నప్పుడు చేతినిండా డబ్బు ఉంది..స్వేచ్ఛ, ఆనందం లేకుండా పోయాయి. కానీ ఇవాళ్ల తన వద్ద డబ్బు తక్కువగానే ఉంది, కానీ స్వేచ్ఛ ఆనందం చాలా గరిష్టస్థాయిలో ఉన్నాయని అంటున్నాడు. అంతేగాదు తన స్వంత ఇష్టానికి తానే యజమానిని అని చెబుతున్నాడు కూడా. తాను కార్పొరేట్ బానిసను కాదని ఆత్మవిశ్వాసంగా చెబుతున్నాడు. గౌరవంగా బతకాలనుకుంటే..ఎంత చిన్న ఉద్యోగమైనా.. మంచిదే..అదే స్వేచ్ఛ, ఆనందం నిల్ అయితే కోట్లు గడించే ఉద్యోగమైనా వేస్ట్ కదా అని ప్రభాకర్ గాథ చూస్తే తెలుస్తోంది కదూ..!.

# స్ఫూర్తినిచ్చే కథలే పిల్లలకు "బహుమతి"

పిల్లలూ ఈ చిట్టి చిట్టి కథలు చదివారా.. సుమలత అంటీ మీకోసం మంచి కథలు రాసారు. పిల్లల కథలు,జంతువుల కథలంటే మీకు మరింత ఇష్టం కదా..బంటీ కథ కూడా అలాంటిదే. తెలుసుకుందామా మరి..

"కష్టాల్లో నేనున్నానని ముందుకొచ్చే మంచి మిత్రుడు ఒక్కరున్నా చాలు, ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడు,అది ఎవరికివారే ఎంపిక చేసుకోవాలి"అని "మంచి మిత్రుడు ఎవరు?" కథలో పిల్ల ఏనుగు బంటీకి తల్లి ఏనుగు చెప్పింది.ఆరోజంతా బంటీ మంచిమిత్రుడిని కనిపెట్టడం ఎలా అని ఆలోచించింది.ఉదయమే బయటకు వెళ్ళి ఒక కోతిని చూసింది. "నాతో స్నేహం చేస్తావా" అని అడిగింది."నీకు నాకూ తోకలోనే పోలిక ఉంది.ఎప్పుడైనా నీకు కోపం వస్తే దాంతోనే నన్ను విసిరేస్తావు.నీకు నాకుస్నేహం కుదరదు" అంది.దానికి బంటీ బాధపడింది.ఇంతలో పొదల్లో తిరుగుతున్న హరితం అనే కుందేలుని పిలిచి అదే మాట అడిగింది."నేనెమో చిన్న జీవిని,నీకు కోపం వేస్తే నీ కాలుక్రింద వేసి తొక్కుతావు,నీకు నాకు సరి పడదు" అంది.మళ్లీ బాధపడి ముందుకు సాగింది.భారీచెట్లమధ్య కొన్ని జంతువులతో ఆడుతూ గుడ్లగూబ కనిపించింది.బంటీ వాటినీ అడిగింది.గుడ్లగూబ 'మాతో ఆడతావా' అని అడిగింది.బంటీ సంతోషంగా ఆడింది. కాసేపటికి కుందేలు కనిపించ లేదు.ఇంతలో' సహాయంచేయండి' అని కేక వినిపించింది.జంతువులన్నీ అటు వైపు వెళ్లగా హరితం వేటగాడి వలలో చిక్కిఉంది.దాన్ని ఎలా తప్పించాలా అని ఆలోచించాయి.వేటగాడి దృష్టి మరల్చాలని ఉడుత కాయలు విసిరింది. జింక అటుఇటు పరిగెత్తింది.పక్షులన్నీ రెక్కలన్నీ ఆడిస్తూ గోల చేసాయి.బంటీ తొండం ఎత్తి ఘీంకరించింది.దాంతో వేటగాడు భయపడ్డాడు.ఈలోపు ఎలుక వలను కొరికింది.కుందేలు బయటకు వచ్చింది.వేటగాడికి కోపం వచ్చి ఆయుధాలు బయటకు తీసాడు.జంతువులన్నీ పారిపోయాయి. కుందేలును రక్షించడంలో అందరూ ఒక్కటయ్యారు. బంటీ ఆనందంతో "మీరంతా మంచి మిత్రులు,నాకు కావాలి" అంది."హరితాన్ని రక్షించడంలో నీవు సాయం చేసావు.ఇక నుంచి నువ్వుకూడా మాలోదానివే" అని గుడ్లగూబ అనడంతో భలేభలే అంటూ సంతోషంతో బంటీ ఘీంకరించింది. స్వీయ అనుభవంతో బంటీకి నిజమైన స్నేహితులు దొరికారు.

"ధైర్యమే విజయానికి తొలిమెట్టు" కథలో రాజు వీర సేనుడు పాలనా వ్యవహారాలన్నీ మంత్రి సుబుద్ధి కి అప్పజెప్పి విలాసంగా బతుక సాగాడు.సుబుద్ధి గోముఖవ్యాఘ్రం(జిత్తులమారి నక్క) లాంటివాడు.రాజు బలహీనత కనిపెట్టి అందరినీ తనవైపుకు తిప్పుకుని రాజును అడవుల్లోకి తరిమి వేసాడు.రాజు తన తప్పుతెలుసుకుని ఆత్మహత్యే శరణ్యమని నదిలో దూకాడు.పక్కనే ఆశ్రమంలోఉన్నముని ఇదిచూసి రాజును రక్షించాడు.రాజు తన బాధ వివరించాడు.ముని ఒక చెట్టును చూపి ఇదిఒకప్పుడు మోడివారి ఉంది.ఇప్పుడు చిగురించింది.మనిషి జన్మ ఎత్తి నీవు ఆత్మహత్యకు ఎలా పాల్పడతావు అన్నాడు.రాజు కళ్లు తెరుచుకున్నాయి.పూర్వపు స్థానాన్ని నేను సాధిస్తానని మునితో చెప్పాడు.వ్యూహరచన చేసి సొంత సైన్యాన్ని సమకూర్చుకుని సుబుద్ధిని ఓడించాడు.ఆ తరువాత బద్ధకం వదిలించుకుని ప్రజలను కన్నబిడ్డల్లా పరిపాలించి మంచి పేరు సంపాదించాడు. "బద్ధకం, నిర్లక్ష్యం ప్రమాదమని" ఈ కథలో నీతి.

పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించే స్ఫూర్తి దాయకమైన బాలల కథలు రాయడంలో రచయిత్రి కైకాల వెంకట సుమలత కలానికి మంచిపేరు. ఆమె కథలకు అనేక బహుమతులు లభించాయి.శతాధిక బాలల కథలు రాసిన రచయిత్రి ప్రవృత్తి నిరంతరం రచనా వ్యాసంగమే.నవచేతన వారి "అభినందన", సాహితి వారి ప్రచురణ "అసలైన బహుమతి" కూడా బాలల కథల పుస్తకాలే. చక్కని నీతి కథలు,జీవితసత్యాలు రంగరించి బాలల మనస్సుల్లో నాటేలా సరళంగా,సూటిగా,చిన్నవిగా రాయడం ఆమెకు ఆమే సాటి.

"అసలైన బహుమతి" కథలో హోంవర్కు చేయకుండా అబద్ధం చెప్పి,పువ్వు లంచం ఇవ్వడం తప్పు అని పింకీకి టీచర్ చెబుతుంది. "చదువుకుని మంచి పేరు తెచ్చుకోవడమే నీవు నాకిచ్చే అసలైన బహుమతి" అని పింకీకి అర్థమయ్యే రీతిలో చెప్పడం బాగుంది.

క్రూరమైన సింహం ఆటకట్టించాలని జింక పన్నిన "నాట్యం" ఉపాయంలో మడుగులో పడి పీడ విరగడవడం కథ " జింక ఉపాయం పారిందోచ్"లో రచయిత కొత్త నీతి చెప్పారు.క్రూరుడైన రాజుపీడ వదిలించుకోవడం కూడా లోక హితంగా చెప్పారు. వినాయకచవితికి మట్టి వినాయకులను తయారు చేసే క్రమంలో టీచరు పిల్లలకు పర్యావరణం కాపాడడం అందరి బాధ్యత అని "బోధన" కథ సారాంశం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రంగు బొమ్మలతో నీరు కాలుష్యమై పర్యావరణం దెబ్బతింటుందని బాబీ ద్వారా చెప్పడం స్ఫూర్తి దాయకం.

"దాహం నేర్పిన పాఠం,ఒదిగి ఎదగాలని వెదురు నీకు చెబుతుంది" కథల్లో పిల్లలు నేర్చుకోవాల్సిన విషయాలు టీచర్,తాతయ్య లతో చెప్పించడం ఆసక్తిదాయకంగా ఉంది."మంచిరాజు ..మంచి పౌరుడు" కథలో అర్హత ఉన్నవాడిని అందలం ఎక్కించడం తప్పుకాదని వివరణ బాగుంది."పాపం! ఏనుగు పిల్లతప్పిపోయింది" కథలో గున్న ఏనుగును తల్లి దగ్గరకు చేర్చిన స్నేహితులు కోతి,కాకి,కుందేలు వైనం ఆసక్తికరం.బంటీని కాపాడుతూ అడవిలో ఎలా తిరగాలో నేర్పడం "కలిసి ఉంటే కలదు సుఖం" తెలుసుకోవాల్సిన నీతి.

"చిలకమ్మ తెలివి"లో జిత్తులమారి నక్కనుంచి పావురాన్ని,దానిపిల్లలను రక్షించిన విధం "ఉపాయంతో అపాయం" తప్పించవచ్చని చెప్పడం స్ఫూర్తిదాయకం.తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు పిల్లలకు తెలిసిఉంటేతప్పిపోయే ప్రమాదం ఉండదని "చిన్ని చెప్పింది..బంగారు చేసి చూపించింది"కథలో సూచన బాగుంది.

"ఎంచక్కా ..నలుగురు మిత్రులు"లో మేక,గాడిద,ఎద్దు కలిసి కుందేలుని నక్కనుంచి తప్పించి స్నేహితుడిగా చేసుకోవడం కథాగమనం బాగుంది.

"జయదేవుడితెలివితేటలు" కథలో లౌక్యం జీవితావసరం.


'నువ్వనేనుమనమై'కథలో కష్టపడితే సాధ్యం కానిదిలేదని,సమర్థుడి నాయకత్వంలో అందరూ విజయులే ననడం జీవిత సత్యం.

"మున్నీ..బన్నీ..డాలీ..చింపూ"కథలో జంతు ప్రదర్శన శాలలోని జంతువులను దత్తత చేసుకోవడం ద్వారా పాకెట్ మనీ సద్వినియోగం చేయడం పిల్లలకు ఎలాగో చెప్పడం స్ఫూర్తి దాయకం.

"ఎన్నెన్నోవర్ణాలు..అన్నింటా అందాలు" కథలో అన్ని రంగులు ఆదర్శదాయకమేనని అల్లరిపిల్లలకు వివరించడం మనసుని ఆకట్టుకుంది.

**యం.వి.రామారావు**

# వినికిడికి శబ్ద శాపం



సమస్త శబ్ద ప్రపంచంతో మనల్ని ముడివేసేది వినికిడే. ఇతరులతో మాట్లాడటం, ఆలోచనలు పంచుకోవటం, పాఠాలు వినటం, నేర్చుకోవటం, సంగీతాన్ని ఆస్వాదించటం, చుట్టుపక్కల సంభవించే ప్రమాదాలను పసిగట్టటం వంటివన్నీ దీంతోనే సాధ్యమవుతాయి. వినికిడి లోపిస్తే ప్రపంచమే నిశ్శబ్దమయమైనట్టు తోస్తుంది. వృద్ధాప్యం, చెవి ఇన్‌ఫెక్షన్లు, జబ్బుల వంటివెన్నో వినికిడి లోపానికి కారణమవు తుంటాయి. దీనికిప్పుడు పెద్ద శబ్దాలూ పెను శాపంగా మారుతున్నాయి. చిన్నతనంలోనే వినికిడిని దెబ్బతీస్తున్నాయి. మంచి విషయం ఏంటంటే– ఇలాంటి వినికిడి లోపాన్ని పూర్తిగా నివారించుకునే వీలుండటం.
వినికిడి ప్రస్తుతం పెద్ద ప్రమాదంలో పడింది. నైట్ క్లబ్బులు, పబ్బులు, డిస్కోథెక్కులు, బార్లు, కచేరీలు, సినిమా హాళ్లు, క్రీడల స్టేడియాలు, జిమ్‌లు, వాహనాల రద్దీతో కూడిన రోడ్లు.. ఇలా అన్నిచోట్లా శ్రుతి మించిన శబ్దాలు చెవులను అదరగొడుతున్నాయి. ఇవి చాలవన్నట్లు మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ గేమ్స్, మ్యూజిక్ ప్లేయర్లు పిల్లల దగ్గరి నుంచి పెద్దవారి వరకూ అందరికీ ముప్పు తెచ్చిపెడుతున్నాయి. ఇయర్ ఫోన్స్, బడ్స్‌లో మితిమీరిన వాల్యూమ్‌తో గంటల కొద్దీ వింటూ, తమకు తామే అనర్థం కొని తెచ్చుకుంటున్నారు. వినికిడిని కోలుకోలేనంత విధంగా పోగొట్టుకుంటున్నారు.
భారీ శబ్దాల మూలంగా ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల కన్నా ఎక్కువ మందికి వినికిడి లోపం ముప్పు పొంచి ఉంటోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెబుతోంది. ముఖ్యంగా.. 12–35 ఏళ్ల వయసువారిలో సుమారు 40% మంది నైట్‌క్లబ్బులు, డిస్కోథెక్‌లు, బార్ల వంటి చోట్ల ప్రమాదకర స్థాయిలో శబ్దాల ప్రభావానికి గురవుతున్నారు. మొబైల్ ఫోన్ల వంటి పర్సనల్ ఆడియో పరికరాలతో ఎక్కువ వాల్యూమ్‌తో, ఎక్కువ సమయం గడపటం మూలంగా సుమారు 50% మంది ముప్పును ఎదుర్కొంటున్నారు. చిన్నవయసులోనే వినికిడికి ఎంత ప్రమాదం ముంచుకొస్తోందో అనటానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి?

**అదృశ్య అనర్థం**

శారీరక వైకల్యం మాదిరిగా వినికిడి లోపం కంటికేమీ కనిపించదు. ఎదుటివారితో మాట్లాడటం, చదువుకోవటం, భావోద్వేగాల నియంత్రణ వంటి వాటిని ప్రభావితం చేసేంతవరకూ అదృశ్యంగానే ఉండిపోతుంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో సుమారు 7% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారని అంచనా. 2030–40 నాటికిది 10–12 శాతానికి ఎగబాకే ప్రమాదముంది. మామూలు వినికిడి లోపాన్ని ఒకప్పుడు వృద్ధుల సమస్యగానే భావించేవారు. ఇప్పుడు యువతీ యువకులు, మధ్య వయసువారే ఎక్కువగా దీనికి గురవుతున్నారు. ఇందుకు పరిసరాలు, పర్యావరణ శబ్దాలు, ఫోన్ వాడకమే ప్రధానంగా దోహదం చేస్తున్నాయి. హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, గుంటూరు వంటి పట్టణ ప్రాంతాల్లో శబ్దాల తీవ్రత తరచూ 70–90 డెసిబెల్స్‌ను మించుతుండటం ఆందోళనకరం.

**ప్రమాదం ఇలా..**

మనం శబ్దాలను అలవోకగా వింటుంటాం గానీ ఇదో సున్నితమైన, సంక్లిష్ట ప్రక్రియ. చెవి మార్గం ద్వారా లోపలికి వచ్చే శబ్దాలు ముందుగా మధ్య చెవిలోని కర్ణభేరిని, దానికి అనుసంధానంగా ఉండే మూడు చిన్న ఎముకలను కంపింపజేస్తాయి. అప్పుడు శబ్ద తరంగాలు యాంత్రిక తరంగాలుగా మారి, చివరి గొలుసు ఎముక ద్వారా లోపలి చెవిలోని కాక్లియాకు చేరతాయి. ఇందులో ద్రవం, ఆ ద్రవంలో రోమకణాలు తేలియాడుతూ ఉంటాయి. యాంత్రిక తరంగాలతో ద్రవంలో అలలు రేగి, రోమకణాలు ఊగుతాయి. అప్పుడు యాంత్రిక తరంగాలు విద్యుత్ ప్రచోదనాలుగా మారి, శ్రవణ నాడి ద్వారా మెదడుకు చేరుకుంటాయి. దీంతో శబ్దం వినిపిస్తుంది. వాహనాల రొద, భారీ యంత్రాల శబ్దాలు, బాణసంచా పేలుళ్ల వంటి పెద్ద చప్పుళ్లకు గురైనప్పుడు ఈ రోమకణాలు అలసిపోతాయి. దీంతో తాత్కాలికంగా చెవులు దిబ్బడేయటం, రింగుమనే మోత తలెత్తుతాయి. ఇవి కొంత సేపయ్యాక కుదురుకుంటాయి. అయితే తరచూ, ఎక్కువసేపు భారీ శబ్దాలకు గురైతే మాత్రం రోమకణాలు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదముంది. ఇది వినికిడి లోపానికి దారితీస్తుంది. గమనించాల్సిన విషయమేంటంటే– రోమకణాలు తిరిగి వృద్ధి చెందవు. ఒకసారి దెబ్బతింటే అంతే సంగతన్నమాట.

**శబ్దాల తీవ్రత ఇదీ..**

వాహనాలు, నిర్మాణ పరికరాలు, లౌడ్ స్పీకర్లు, డీజేలు, పరిశ్రమల యంత్రాలు, జనంతో కిక్కిరిసిన ప్రదేశాలు, మార్కెట్లు, జనరేటర్లు.. ఇలా వేటి నుంచి వచ్చే శబ్దాలైనా పర్యావరణ, పరిసరాల చప్పుళ్ల కిందికే వస్తాయి. శబ్దాల స్థాయిలను డెసిబెల్స్‌లో కొలుస్తారు. ఇది 80 లోపు ఉండటం చెవులకు సురక్షితం. అంతకు మించితే ప్రమాదం పొంచి ఉన్నట్టే. మన పరిసరాల్లో శబ్దాల స్థాయిలకు కొన్ని ఉదాహరణలు ఇవిగో..

ఆకుల కదలికలు – 0
గుసగుసలు– 20
రిఫ్రిజిరేటర్ – 40
ఒక మాదిరి వాన – 50
మామూలు ముచ్చట్లు – 60
ప్రెషర్ కుకర్ – 70
ట్రాఫిక్ రద్దీ – 80
మోటార్ సైకిల్ – 90
లౌడ్ స్పీకర్/డీజే – 100
డ్రిల్ యంత్రం – 110
హారన్/బాణసంచా – 120
రైలు హారన్ – 140

తీవ్రతే కాదు, సమయమూ..

ఫోన్‌లో వాల్యూమ్ మరీ పెంచుకోకపోయినా మామూలు స్థాయిలో గంటల కొద్దీ విన్నా ప్రమాదం ముంచుకొస్తుందని గుర్తించాలి. ఎందుకంటే శబ్దాల తీవ్రత ఒక్కటే కాదు, దానికి ఎంతసేపు గురవుతున్నామనే దాని మీదా వినికిడి దెబ్బతినటం ఆధారపడి ఉంటుంది మరి.

85 డెసిబెల్స్ 8 గంటల వరకూ సురక్షితం
95 డెసిబెల్స్ కేవలం గంట వరకే సురక్షితం
100 డెసిబెల్స్ 15 నిమిషాలు దాటినా ప్రమాదమే
110 డెసిబెల్స్ కన్నా మించితే వెంటనే ముప్పు వాటిల్లుతుంది.

స్మార్ట్‌ఫోన్‌తో పెను ముప్పు

రీల్స్, వీడియోలు ఎక్కువసేపు చూడటం, ఓటీటీ ప్రసారాలు అతిగా వీక్షించటం, హెడ్‌సెట్స్ ధరించి వీడియో, ఆన్‌లైన్ గేమ్స్ ఆడటం, పెద్ద వాల్యూమ్‌తో ఆన్‌లైన్ మీటింగుల్లో పాల్గొనటం, నాయిస్ క్యాన్సెలింగ్ దుర్వినియోగం (సుదీర్ఘంగా వినటం) వంటివి ఆధునిక ముప్పు కారకాలుగా పరిణమిస్తున్నాయి. యువతలో త్వరగా వినికిడి లోపం తలెత్తుతుండటానికి ఇవే ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు పెద్ద ప్రమాదాన్నే తెచ్చిపెడుతున్నాయి. ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా సెల్‌ఫోనే. ఎవరి చెవిలో చూసినా ఇయర్ ఫోన్స్, ఇయర్ బడ్సే. ఇయర్‌ఫోన్లతో ముప్పేంటంటే– శబ్దాలు నేరుగా చెవి మార్గంలోకి వెలువడటం. దీంతో శబ్దాల తీవ్రత చాలా ఎక్కువవుతుంది. చాలామంది 70–100% వాల్యూమ్‌తో వింటుంటారు. ఇది చాలాసార్లు 90 డెసిబెల్స్‌ను మించి పోతుంది. రోడ్డు మీద నడుస్తున్నప్పుడు, వాహనాల్లో ప్రయాణిస్తున్నప్పుడు, జిమ్‌లో గడుపుతున్నప్పుడు మరింత వాల్యూమ్ పెంచుతుంటారు కూడా. ఇది చిన్న వయసువారిలో వినికిడికి పెను శాపంగా పరిణమిస్తోంది.

**తొలి హెచ్చరిక సంకేతాలు**

పాటలు, సంగీతం వింటున్నప్పుడు పక్క వారితో గొంతు పెంచి మాట్లాడు తున్నారంటే వాల్యూమ్ శ్రుతిమించిందనే అర్థం. సాధారణంగా భారీ శబ్దాల ప్రభావం నెమ్మదిగా పడుతుంది. ఇబ్బందులు ఎదురయ్యేంత వరకూ అనర్థం జరిగిందన్న విషయమే తెలియదు. అయితే కొన్ని హెచ్చరిక సంకేతాలతో దీన్ని గుర్తించొచ్చు.
తరచూ 'ఏదీ మరోసారి చెప్పండి' అని ఎదుటివారిని అడగటం.
పెద్ద చప్పుడుకు గురయ్యాక చెవి దిబ్బడేసినట్టు ఉండటం.
ఫోన్ వాడకం అనంతరం చెవిలో మోగుతున్నట్టు అనిపించటం.
టీవీ లేదా మొబైల్ వాల్యూమ్‌ను పెంచుతుండటం.

**సాధనాల భరోసా**

ఒకసారి వినికిడి లోపిస్తే తిరిగి మామూలు స్థితికి రావటం అసాధ్యం. ఉన్న వినికిడిని కాపాడుకోవటం తప్ప చేయగలిగిందేమీ లేదు. ఇందుకు వినికిడి సాధనాలు, కాక్లియర్ ఇంప్లాంట్ ఉపయోగపడతాయి.
వినికిడి సాధనాలు: వినికిడి లోపం 30–70 డెసిబెల్స్ మధ్యలో ఉన్నట్టయితే ఇవి మేలు చేస్తాయి. ఇప్పుడు కృత్రిమ మేధతో కూడినవీ వస్తున్నాయి. తమకు తామే పరిసరాలను గుర్తించి, శబ్ద తీవ్రతను సరిచేసుకుంటాయి. మాటలు, చప్పుడు, ప్రశాంత వాతావరణం మధ్య తేడాలను పసిగట్టటం ద్వారా స్పష్టంగా వినిపించేలా చేస్తాయి.
కాక్లియర్ ఇంప్లాంట్: వినికిడి లోపం తీవ్రంగా.. 80–120 డెసిబెల్స్ మధ్యలో ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్ ఉపయుక్తం. ప్రస్తుతం అప్‌గ్రేడ్ చేయదగిన పరిజ్ఞానం గల స్మార్ట్ ఇంప్లాంట్‌లూ ఉన్నాయి. అంటే ముమ్ముందు పుట్టుకొచ్చే పరిజ్ఞానాల ప్రయోజనాలనూ పొందొచ్చన్నమాట. మరోసారి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరముండదు. స్పీచ్ ప్రాసెసర్లలో మెషిన్ లెర్నింగ్ ఫీచర్లూ వస్తున్నాయి. ఇవి రోజూ వినే శబ్దాలకు అనుగుణంగా సరిదిద్దుకుంటాయి.

**నివారణ చిట్కాలు**

60–60 సూత్రం: ఫోన్ లేదా టీవీల్లో గరిష్ఠ వాల్యూమ్ 60% లోపు ఉండేలా చూసుకోవాలి. అలాగే 60 నిమిషాల కన్నా ఎక్కువ సేపు వినొద్దు. మధ్య మధ్యలో చెవులకు విరామం ఇవ్వాలి.
ఇయర్/హెడ్‌ఫోన్స్ నాణ్యమైనవి వాడుకోవాలి.
నాయిస్ క్యాన్సెలింగ్ ఇయర్‌ఫోన్స్ మరీ ఎక్కువసేపు వాడొద్దు. ఇవి క్రమంగా స్పష్టమైన శబ్దాలు మాత్రమే వినిపించేలా మెదడును మార్చేస్తాయి. దీంతో ముమ్ముందు రణగొణ ధ్వనుల మధ్య మాటలు సరిగా వినిపించకుండా పోయే ప్రమాదముంది.
చెవి లోపల ఇమిడిపోయే ఇయర్‌ఫోన్స్, బడ్స్ కన్నా చెవి మీదుగా కప్పే హెడ్‌ఫోన్స్ మంచివి.
ఫోన్లలో బిల్టిన్‌గా ఉండే వాల్యూమ్ లిమిటింగ్, సౌండ్ లెవెల్ మానిటరింగ్ వంటి సేఫ్టీ ఫీచర్లు వాడుకోవాలి.
వాహనాల రద్దీ, జనం కిక్కిరిసిన ప్రాంతాల్లో ఫోన్ కాల్స్ మాట్లాడటం, సంగీతం వినటం మానెయ్యాలి.
భవన నిర్మాణ పరికరాలు, యంత్రాల చప్పుడు, లౌడ్ స్పీకర్ల వంటివి ఉన్నచోట ఇయర్‌ప్లగ్స్ వాడుకోవాలి.

---

**గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ – I**
**విశాఖపట్నం వద్ద**

**EA No. 37/2023 in C.C. No.153/2020**

**మధ్య:**

పోల అమర్లింగేశ్వరరావు ..... డిక్రీదారు/ ఫిర్యాదుదారు (DHR/Complainant)

**వర్సెస్**

M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్

మరియు మరి ఇద్దరు ..... ప్రతివాదులు / జడ్జ్మెంట్ డెబ్టర్లు (JDR/Opposite Parties)

**TO,**

1. **M/s లక్ష్మీ నివాస్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్**, దాని మేనేజింగ్ పార్ట్నర్ **పాలూరి చిదంబర కలి ప్రసాద్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లెవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
2. **పాలూరి చిదంబర కలి ప్రసాద్**, ప్రాజెక్ట్ ఆఫీస్: పోర్టికో హౌసింగ్ ప్రాజెక్ట్, గొర్లెవానిపాలెం, పరవాడ, విశాఖపట్నం – 531021.
3. **M/s రామకృష్ణ హౌసింగ్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్**, దాని మేనేజింగ్ డైరెక్టర్ **పి.వి. అంజని కుమార్** ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది, సైట్ ఆఫీస్: హౌస్ నం.3, సర్వే నం.334, ఈ. బొనంగి గ్రామం, పరవాడ మండలం, విశాఖపట్నం – 531021.

**నోటీసు**

గౌరవనీయులైన కమిషన్ **C.C. No.153/2020** లో **17-04-2023** తేదీన ఇచ్చిన ఆదేశాల ప్రకారం మొత్తం రికవరీ చేయుటకును మరియు నష్టపరిహారం పొందుటకును మీపై పై పేర్కొన్న **EA No.37/2023** దాఖలు చేయబడినదని, ఈ వ్యవహారాన్ని **26-03-2026** తేదీకి విచారణకు వాయిదా వేసినదని మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేయబడుచున్నది.

అందువలన మీరు **26-03-2026** తేదీన ఉదయం **10.30 గంటలకు** పై పేర్కొన్న కమిషన్ సమక్షంలో స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలసిందిగా సూచించబడుచున్నది. మీరు హాజరు కాకపోతే, ఈ వ్యవహారాన్ని **మీ గైర్హాజరీలో (Ex-parte)** తీర్మానించబడును.

విశాఖపట్నం
తేదీ: **09-03-2026**

AVCN NAGESWARA RAO
A PADMA VANDITHA
**DHR/ఫిర్యాదుదారు తరపు న్యాయవాది**

---

**గౌరవనీయులైన జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ – I**
**విశాఖపట్నం వద్ద**

**EA 50/2025 in C.C.373/2023**

**మధ్య:**
ఎం/స్ బెథనీ క్రిస్టియన్ ఎడ్యుకేషన్ సొసైటీ
దాని కార్యదర్శి శ్రీమతి అనిత ఐడిమ్యాంత్ ద్వారా ప్రతినిధ్యం చేయబడినది
... డీహెచ్ఆర్ / ఫిర్యాదుదారు

**మరియు**
ఎం/స్ జే కె ఇంటీరియర్స్
దాని యజమాని శ్రీ లోకేష్ ద్వారా ప్రతినిధ్యం చేయబడినది
... జెడిఆర్ / ప్రత్యర్థి పక్షం

**TO**
ఎం/స్ జే కె ఇంటీరియర్స్,
దాని యజమాని శ్రీ లోకేష్ ద్వారా ప్రతినిధ్యం చేయబడినది,
ఆఫీస్ : సీతమ్మధార, విశాఖపట్నం – 530013.
నివాసం : డి.నెం. 1-4-70/1, గణేష్ కాలనీ, కైలాస్ నగర్, కళ్యాణ మండపం సమీపంలో, విశాఖపట్నం – 530008. మెయిల్ : jkconstructionsvskpgmailom

**నోటీసు**
మీపై పై పేర్కొన్న **EA** దాఖలు చేయబడినది. గౌరవనీయ కమిషన్ **C.C. No.373/2023** లో **20-03-2025** న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బకాయి మొత్తం మరియు నష్టపరిహారం వసూలు చేయుటకు ఈ **EA** దాఖలు చేయబడినది. ఈ వ్యవహారం **26-03-2026** తేదీకి విచారణకు వాయిదా వేయబడినది.
అందువలన, మీరు **26-03-2026** తేదీన ఉదయం **10.30 గంటలకు** పై గౌరవనీయ కమిషన్ ముందు వ్యక్తిగతంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు కావలసిందిగా ఇక్కడ ద్వారా తెలియజేయబడుచున్నది. లేనిచో, మీ గైర్హాజరీలో ఈ వ్యవహారం **ఎక్స్-పార్టీగా** విచారణ చేసి నిర్ణయం తీసుకోబడును.


విశాఖపట్నం
తేదీ : 09-03-2026

AVCN NAGESWARA RAO
A PADMA VANDITHA
**DHR / ఫిర్యాదుదారుని తరపున న్యాయవాదులు**

---

# మార్కెట్లకు ఇంధన సెగ

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. పశ్చిమాసియాల్లో నెలకొన్న యుద్ధం ఏడో రోజుకి చేరుకోవడంతో సూచీలు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యాయి. ఇంట్రాడేలో 1,200 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 1,097 పాయింట్లు లేదా 1.37 శాతం నష్టపోయి 78,918.90 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 315.45 పాయింట్లు లేదా 1.27 శాతం నష్టపోయి 24,450.45 వద్ద స్థిరపడింది. అమెరికా మార్కెట్లు బలహీనంగా ఉండటం, యూరోపియన్ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు సూచీల నష్టాలకు ఆజ్యంపోశాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం, ద్రవ్యోల్బణ గణాంకాలు పెరిగే అవకాశం ఉండటంతో వచ్చే సమీక్షలో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని చెప్పారు.
గురువారం భారీగా లాభపడిన సూచీలు ఆ మరుసటి రోజే అంతే వేగంతో కిందకు పడిపోయాయన్నారు. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.10 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ సూచీలు కిందికి జారుకున్నాయి. బ్యాంకింగ్ రంగ సూచీ 2.37 శాతం నష్టపోగా, ప్రైవేట్ బ్యాంకింగ్ ఇండెక్స్ 2.25 శాతం, ఆర్థిక సేవలు 2.12 శాతం, సర్వీసెస్ 1.35 శాతం చొప్పున పతనం చెందాయి. కానీ, క్యాపిటల్ గూడ్స్, ఇండస్ట్రియల్స్, పవర్ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి.



13 లక్షల కోట్ల సంపద ఆవిరి

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడంతో మదుపరులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వరుస నష్టాలతో వారి సంపద కుదేలవుతున్నది. ప్రస్తుత నెలలో మదుపరులు రూ.13 లక్షల కోట్ల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. ఫిబ్రవరి 27న రూ.463.25 లక్షల కోట్లుగా ఉన్న బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ ప్రస్తుతం రూ.449.79 లక్షల కోట్లకు పరిమితమైంది. నికరంగా రూ.13.64 లక్షల కోట్లు కరిగిపోయినట్టు అయింది.
ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 3.39 శాతం పతనం చెంది టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఎటర్నల్ 3.39 శాతం, యాక్సిస్ బ్యాంక్ 2.58 శాతం, అల్ట్రాటెక్ 2.56 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.39 శాతం, ఎస్బీఐ 2.38 శాతం చొప్పున పతనం చెందాయి.
వీటితోపాటు బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, ఎల్అండ్‌టీ, కొటక్ బ్యాంక్, మారుతి, ఎయిర్‌టెల్, ట్రెంట్, అదానీపోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, టాటాస్టీల్, టీసీఎస్, టైటాన్, ఐటీసీ, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ షేర్లు నష్టపోయాయి.
కానీ భారత్ ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు 2 శాతం వరకు బలపడ్డాయి.
ఈవారంలో సెన్సెక్స్ 2,368.29 పాయింట్లు లేదా 2.91 శాతం, నిఫ్టీ 728.2 పాయింట్లు


# రాంకీకి 1,401 కోట్ల ఆర్డర్

హైదరాబాద్, ప్రముఖ మౌలిక సదుపాయాల సంస్థ రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ మరో భారీ ప్రాజెక్టును దక్కించుకున్నది. మహారాష్ట్ర ఇండస్ట్రియల్స్ టౌన్‌షిప్ లిమిటెడ్ నుంచి రూ.1,401.84 కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని పేర్కొంది. ఢిల్లీ–ముంబై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఢిఘీ పోర్ట్ ఇండస్ట్రియల్ ప్రాంతం–1ను అభివృద్ధి ప్రాజెక్టు ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ పద్ధతిన ఈ ప్రాజెక్టును నిర్మించాల్సి వుంటుందని కంపెనీ సీఈవో సునీల్ నాయర్ తెలిపారు. ఈ ప్రాజెక్టును వచ్చే 930 రోజుల్లో నిర్మించాల్సి ఉంటుందన్నారు.

# బీమా సంస్థలు భారతీయ అకౌంటింగ్ స్టాండర్డ్స్ పాటించాలి


పాలసీదారుల రక్షణ, బీమా రంగంలో నమ్మకాన్ని పెంచడానికి తాజాగా భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ).. బీమా సంస్థలు అనుసరిస్తున్న ఆర్థిక నివేదిక విధివిధానాల్లో మార్పుల్ని ప్రతిపాదించింది. ఇందులో భాగంగానే వచ్చే నెల ఏప్రిల్ మొదలు భారతీయ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అన్ని బీమా కంపెనీలు పాటించాలన్నది.
జీవిత బీమా, జనరల్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా, రీఇన్సూరర్లు అందరికీ ఇది వర్తిస్తుందని స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా ఆమోదయోగ్యమైన అకౌంటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా భారతీయ బీమా రంగ ఆర్థిక నివేదికలు ఉండాలని ఐఆర్‌డీఏఐ అంటున్నది. దీనివల్ల పారదర్శకత, ఆర్థిక ప్రకటనల్లో నిజాయితీ పెరుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.
కాగా, ఈ ముసాయిదా ప్రతిపాదనపై పాలసీదారులు, బీమా సంస్థలు, పరిశ్రమ సంఘాలు, నిపుణులు, ఆడిటర్లు ఇతరత్రా వర్గాల నుంచి అభిప్రాయాలనూ ఐఆర్‌డీఏఐ కోరింది. ఇదిలావుంటే ఐఆర్‌డీఏఐ ప్రతిపాదనతో పాలసీదారులు తమ బీమా సంస్థల ఆర్థిక స్థితిగతుల్ని తెలుసుకోవచ్చని ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. దీనివల్ల కంపెనీలపై కస్టమర్లలో విశ్వాసం కూడా పెరుగుతుందని చెప్తున్నారు. బీమా సంస్థల్లో ఆర్థిక అవకతవకలకూ చెక్ పెట్టవచ్చన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు.

# ఇరాన్ యుద్ధంతో నిలిచిపోయిన భారత ఎగుమతులు.



ఇరాన్ యుద్ధం ప్రభావం ప్రపంచంపై చాలానే ఉంది. ముఖ్యంగా ఇండియాపై దీని ప్రభావాన్ని కాదనలేం. చమురు విషయంలో దేశానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. కానీ, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు మాత్రం నిలిచిపోయాయి. ముఖ్యంగా ఇండియాలో పండే బాస్మతి బియ్యం ఎగుమతి ఆగిపోయింది. రవాణా జరిగే హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు, పలు నౌకలు నిలిచిపోవడం వల్ల బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేయడం లేదు.
వ్యాపారవర్గాల తాజా అంచనా ప్రకారం మొత్తం 4 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇందులో కొంత మార్గ మధ్యలో నౌకల్లో నిలిచిపోగా, ఇంకొంత పోర్టుల్లో, గోడౌన్లలో నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు, రైతులు, మిల్లర్లు ఇబ్బందులు పడుతున్నారు. బాస్మతి బియ్యం ఎగుమతుల్లో ఇండియాది అగ్రస్థానం. అందులోనూ మనం పండించే బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ సహా సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ వంటి గల్ఫ్, మిడిల్ ఈస్ట్ దేశాలకే వెళ్తుంది. మన దేశంలోని 50 శాతం ఎగుమతులు ఈ దేశాలకు ఎగుమతి అవుతాయి. అలాంటిది ఇప్పుడు ఈ దేశాలు యుద్ధ సంక్షోభంలో చిక్కుకోవడంతో ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అంతర్జాతీయంగా రవాణా నిలిచిపోవడంతో దేశీయంగా బాస్మతి ధరలు తగ్గుతున్నాయి.
క్వింటాల్‌కు సగటున రూ.1,000 వరకు ఇండియాలో ధరలు తగ్గుతున్నట్లు వ్యాపారవర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌పై ఈ ప్రభావం ఎక్కువగా ఉందని అంటున్నారు. మన దేశం నుంచి రవాణా అయ్యే ఇతర ఉత్పత్తులపై కూడా ఇదే తరహా ప్రభావం ఉంది. మధ్యప్రదేశ్‌లోని అరుదైన బర్వాని రకం అరటి ఎగుమతులు కూడా ఆగిపోయాయి. ఈ సంక్షోభం నివారణ అయితే, తిరిగి వ్యాపారం పుంజుకుంటుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు.

# పొట్టులోనే పుట్టెడు



వేసవితోపాటే తాటి ముంజల సీజన్ కూడా వచ్చేస్తుంది. మండే ఎండల నుంచి.. ఈ ఐస్ ఆపిల్ ఎన్నోరకాలుగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, చాలామంది తాటి ముంజల పైన ఉండే పొట్టును పక్కన పడేస్తుంటారు. కానీ, అందులోనే అసలైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. తాటి ముంజలపైన లేత పసుపు రంగులో ఉండే పల్చని పొట్టులో.. ఫైటోకెమికల్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి.. కణాల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పొట్టులో అధిక శాతం లభించే పీచు పదార్థం.. జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. వేసవిలో వచ్చే మలబద్ధకాన్నీ నివారిస్తుంది. ఇక తాటి ముంజలు శరీరానికి ఎంత చలువ చేస్తాయో.. పైన ఉండే పొట్టుకూడా అంతే స్థాయిలో శరీర వేడిని తగ్గిస్తుంది.
ఎండ వల్ల వచ్చే కడుపులో మంట, ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. వేసవిలో చెమటకాయలు, ఎర్రటి దద్దుర్లు లాంటివి పలకరిస్తాయి. ఈ చర్మ సమస్యలకు తాటి ముంజలపై ఉండే పొట్టుతో చెక్ పెట్టొచ్చు. ఈ పొట్టుతో నేరుగా చర్మంపై రుద్దడం వల్ల.. దురద, చెమటకాయలు తగ్గుతాయి. అయితే, ముంజలు లేతగా ఉన్నప్పుడే ఈ పొట్టు మృదువుగా, రుచిగా ఉంటుంది. ముంజలు ముదిరిపోతే.. పొట్టు కూడా వగరుగా మారుతుంది. జీర్ణం అవ్వడానికి సమయం పడుతుంది. కాబట్టి, లేత ముంజలపై ఉండే పొట్టును తినడమే మంచిది.

# గోదావరి జిల్లాల సమాచారమ్

## పాలకేంద్రాలపై పకడ్బందీ పర్యవేక్షణతోనే కల్తీలకు అడ్డుకట్ట

**రాజమహేంద్రవరం:** పాలల్లో ఇథిలీన్ గ్లైకాల్ వంటి ప్రమాదకర రసాయనాలు కలవడం వల్ల రాజమహేంద్రవరానికి చెందిన 12 మంది ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలచివేసింది. మరో 8 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. గత నెల 15న కల్తీ పాల సరఫరా జరగ్గా ఆ తర్వాత వివిధ కేంద్రాల్లో తనిఖీలు చేసిన యంత్రాంగం అనంతరం పటిష్ట చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే వాయు కాలుష్య తీవ్రత అధికంగా ఉంది. మరో వైపు పాలు, ఆహార కల్తీ యథేచ్ఛగా సాగుతోంది. కొన్ని రెస్టారెంట్లు, హోటళ్లలో తనిఖీలు చేసినప్పుడల్లా నిల్వ చేసిన, కుళ్లిన మాంసాలు, నిషేధిత రంగుల వినియోగం కనిపిస్తున్నా కట్టడికి పకడ్బందీ వ్యవస్థ లేదు.



**ఇష్టారీతిన కలిపి..**

కొందరు చిరు వ్యాపారులు తాము సేకరించిన పాలల్లో నీళ్లు కలిపి విక్రయిస్తున్నారు. ఇంకొందరు అత్యాశకు పోయి యూరియా, డిటర్జెంట్ తదితర మిశ్రమాలు కలుపుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయి. ఇటువంటివి దీర్ఘకాలంలో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కల్తీ ఘటనకు కారణమైన కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన వ్యాపారి గణేశ్వరరావు తాను రోజూ దాదాపు 80 లీటర్ల పాలు సేకరించి, 30 లీటర్ల మేర నీరు కలిపి విక్రయిస్తున్నానని ఇటీవల విచారణలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

**సిబ్బంది కొరత చూపి..**

నరసాపురంలో పదకొండేళ్లుగా గణేష్ పాల కేంద్రాన్ని నిర్వహిస్తున్నా ఎవరికీ పట్టలేదు. అనేకమంది ప్రాణాలు కోల్పోతే తప్ప ఆ కేంద్రం అనధికారికంగా నడుస్తుందని గుర్తించలేదు. పాల కేంద్రాల్లో ఎన్నింటికి అనుమతి ఉంది? ఎన్నింటికి లేవన్న అంశంపై స్పష్టత లేదు. తనిఖీలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రత్యేక కేంద్రాలు అవసరం. సిబ్బంది కొరత సాకు చూపి ఆహార భద్రత అధికారులు సోదాలు చేయడంలేదన్న విమర్శలున్నాయి. కల్తీపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఇళ్ల వద్దే గుర్తించేలా సూచనలు చేయొచ్చు.

**జిల్లాలో ఇదీ పరిస్థితి**

1.30 లక్షలు.. పశువుల సంఖ్య

7.80 లక్షల లీటర్లు.. రోజుకు సగటున పాల ఉత్పత్తి

3.15లక్షల లీటర్లు.. వర్తకులు ఇంటింటా సరఫరా చేస్తున్న పాలు

## టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం

**రాజమహేంద్రవరం సిటీ:** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఆర్టీసీ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులలో తమ నివాస స్థలం నుంచి పరీక్ష కేంద్రాలకు ఉచితంగా ప్రయాణించవచ్చునని జిల్లా ప్రజా రవాణా అధికారి వైఎస్ఎన్ మూర్తి శుక్రవారం తెలిపారు. ప్రయాణ సమయంలో విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చునన్నారు. ఈ మేరకు సిబ్బందికి ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

**టెన్త్ పరీక్షలు సమర్థంగా నిర్వహించాలి**

ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కంది వాసుదేవరావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆల్కాట్‌తోటలోని సత్య సాయి గురుకులంలో శుక్రవారం జిల్లాలోని ఎంఈఓలు, పాఠశాలల హెచ్‌ఎంలు తదితర అధికారులతో సమీక్షించారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆయా కేంద్రాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏడీ వెంకటరాజు, డీసీఈబీ కార్యదర్శి దేవా అనిత, కొవ్వూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి బి.దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్




**అమలాపురం పట్టణం:** రాత్రివేళల్లో ఇళ్ల తాళాలు పగులకొట్టి జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. అమలాపురంలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆలమూరు మండలం పెద్దపళ్ల గ్రామానికి చెందిన కంచెర్ల జార్జ్‌బెన్ని అలియాస్ బెన్ని(22), సన్నపు శ్రీచరణ్ అలియాస్ పందారా(20), కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామానికి చెందిన ఉందుర్తి ఆనంద్‌కుమార్ అలియాస్ ఆనంద్(22)ను ఆలమూరులో అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.32.40 లక్షల విలువైన 201.650 గ్రాముల బంగారు, 765 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో వీరు ఆలమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారు. బెన్నీపై రావులపాలెం పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం, గంజాయి, ఆనంద్‌పై ఆలమూరు పోలీస్‌స్టేషన్‌లో గంజాయి కేసులు ఉన్నాయి. ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో జుత్తుక లక్ష్మీపార్వతి ఇంటిలో బంగారు వస్తువులు దోచుకెళ్లారని ఫిబ్రవరి 14న ఫిర్యాదు అందింది. దీనిపై కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్సై నరేష్ కేసు నమోదు చేశారు. క్రైం పోలీసుల సహాయంతో నిందితులను పట్టుకున్నారు. ఈ మేరకు క్రైం సీఐ గజేంద్రకుమార్, క్లూస్‌టీం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు పరదేశి, బాలకృష్ణ, క్రైం సిబ్బందికి బహుమతులు అందించారు.

## పరిసరాలు పరిశుభ్రత పై బాలికలకు చిత్రలేఖనం పోటీలు



**సాలూరు విశాఖ సమాచారం :** సాలూరు మున్సిపల్ కమిషనర్ టి రత్నకుమారు ఆధ్వర్యంలో సాలూరు బాలిక ఉన్నత పాఠశాల బాలికలకు పరిసరాలు కమిషనర్ రత్నకుమార్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రమగా ఉంచుకోవాలని అన్నారు వ్యర్థ పదార్థాలను గ్రీను ఎరుపు డబ్బాల్లో వ్యర్థపదార్థాలు వేయాలని సూచించారు పరిశుభ్రత అంశంపై చిత్రలేఖనము పోటీల్లో ప్రథమ బహుమతి పి హిందూ బహుమతి సిహెచ్ గీతిక తృతీయ బహుమతి దీపిక విజేతగా గెలుపొందారని తెలిపారు బహుమతులు కమిషనర్ రత్న కుమార్ బాలికలకు అందజేశారు ఈ కార్యక్రమానికి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మున్సిపల్ డి ఈ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఒత్తిడి చేస్తే కరిగిపోవద్దు.. కేసుల్లో ఇరుక్కోవద్దు..!

**రాజమహేంద్రవరం :** నగరంలోని సీతంపేటకు ఇద్దరు మైనర్లు గతేడాది డిసెంబరులో మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై వెళ్తూ మరో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి పడిపోయారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. నగరానికి చెందిన ఓ బాలుడు ఇటీవల స్నేహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్లడంతో మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. వారితోపాటు బండి యజమానిపై సైతం కేసు నమోదైంది. జిల్లాలో వాహన ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వీటికి అనేక కారణాలున్నా మైనర్ల డ్రైవింగ్ అందరినీ కలవరపెడుతోంది. పిల్లలు గొడవ పెడుతున్నారని ఇంట్లో తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు కొనిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాధ్యతారాహిత్యంతో వారు బండి నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేసి లైకుల కోసం విచిత్రమైన విన్యాసాలు చేస్తూ వీడియోలు రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిసార్లు తమతోపాటు ఇతరులనూ ప్రమాదాలపాలు చేస్తున్నారు.




**కఠిన చట్టాలున్నా..**

జిల్లాలోని కళాశాలలు, పాఠశాలలకు ఎక్కువ మంది ద్విచక్రవాహనాలపై వస్తున్నారు. 18 ఏళ్లు నిండకుండా బండి నడపడం చట్టరీత్యా నేరం. ప్రభుత్వాలు ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా తల్లిదండ్రులు బాధ్యతగా ఉండట్లేదనే విమర్శలు ఉన్నాయి. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ ఎక్కువగా పోలీసులకు ఎక్కువగా చిక్కుతున్నారు.

**తల్లిదండ్రులదే నేరం..**

మైనర్లు వాహనం నడిపితే తనిఖీల్లో పోలీసులు వాహనాన్ని సీజ్ చేస్తారు. పోలీసులకు చిక్కితే రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారు. ప్రమాదానికి కారణమైతే తల్లిదండ్రులు లేదా సంరక్షకుడికి జైలుశిక్ష విధించడంతోపాటు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తారు. 16–18 ఏళ్లలోపు దాటిన వారు గేర్లు లేని ద్విచక్రవాహనం నడపొచ్చు. 18 ఏళ్లు నిండిన తరువాతే బైకు, కారు లైసెన్సు తీసుకోవాలి.

**ప్రత్యేక డ్రైవ్ చేపడతాం**

మైనర్లకు ద్విచక్రవాహనం ఎవరూ ఇవ్వకూడదు. త్వరలో ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. బండి ఇచ్చిన వారిపైనా కేసులు నమోదు చేస్తాం. పిల్లలు ఎంత ఒత్తిడి చేసినా వాహనాలు ఇవ్వకుండా ప్రత్యామ్నాయంగా ఏదో ఒకటి చేయాలి. ప్రమాదాల తీవ్రత, కేసుల్లో ఇరుక్కుంటే కలిగే ఇబ్బందులను వారికి వివరించాలి.

**డి.నరసింహకిషోర్, ఎస్పీ**

## జాడ చిక్కని పెద్దపులి

**ఏలేశ్వరం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:** కాకినాడ, పోలవరం జిల్లాల సరిహద్దుల్లో రోజుకో ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తూ జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఆదివారం రాత్రి కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం మర్రివీడు పంచాయతీ శివారు పరిమితడక గ్రామంలోని ఆయిల్‌పామ్ తోటలో గేదె దూడపై దాడిచేసి గాయపరిచింది. జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు పరిమితడక చేరుకుని కొన ఊపిరితో ఉన్న దూడకు వైద్యం చేయించడంతో కోలుకొంది. తహసీల్దార్ కుశరాజు, ఆర్ఐ ఎస్.పొన్నాలు గ్రామానికి చేరుకుని రైతు సంకాబత్తుల వీర్రాజు నుంచి వివరాలు సేకరించారు.



**బోర్నగూడెం పరిసరాల్లో మాటు..**

పరిమితడక నుంచి రాజవొమ్మంగి మండలం వైపు సోమవారం పయనించి బోర్నగూడెం పరిసరాల్లో పులి మాటు వేసినట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా అటవీ శాఖాధికారులు గుర్తించారు. పులిని పట్టుకునేందుకు నాగార్జునసాగర్ నుంచి శిక్షణ పొందిన అటవీ సిబ్బందిని రప్పించారు. అవకాశం ఉన్నంత మేర డ్రోన్ కెమెరాతో గాలిస్తున్నారు. పులి మెడలో ఉన్న శాటిలైట్ కాలర్ నుంచి సిగ్నళ్లు రాకపోవడంతో అడ్డతీగల సబ్ డీఎఫ్‌వో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వీహెచ్ఎఫ్ (వెరీ హైఫ్రీక్వెన్సీ) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జాడ కనిపెట్టేందుకు ప్రయత్నించారు. రేంజర్ ఉషారాణి, ఎఫ్ఎస్‌వో బాలాజీ, ఎఫ్‌బీవో రామకృష్ణ, సిబ్బంది బోర్నగూడెం, ఉర్లాకులపాడు, సంజీవనగర్, చెరుకుంపాలెం, మర్రిపాలెం, కొట్టంపాలెం, గవరయ్యపేట, కోనలోవ గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేశారు.

## సాలూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**సాలూరు విశాఖ సమాచారం** సాలూరు మున్సిపల్ రూరల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గము మంగళవారం ఉదయం కోవెల ఆవరణలో సీనియర్ జర్నలిస్ట్ బాలి విశ్వేశ్వరరావు అధ్యక్షతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షునిగా బాలి విశ్వేశ్వరరావు, ఉపాదక్షినిగా అనపర్తి రాము, కార్యదర్శిగా ఆ రంగి సీతారాం, సహాయ కార్యదర్శి అల్లు ట్రెజరర్ మోహన్ కార్యవర్గ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సాలూరు విలేకరుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ప్రతి సభ్యుడు 500 రూపాయలు సభ్యత్వము మరియు నెలవారి 100 రూపాయలు ప్రతి ఒక్కరూ సంక్షేమ నిధికి చెల్లించాలని అన్నారు ఎన్నుకున్న అధ్యక్ష కార్యదర్శులు పేరు మీదుగా బ్యాంకులో జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేకరులకు ఆపద సమయంలో ఆస్పత్రులు ఖర్చులు నిమిత్తం కమిటీ అభిప్రాయం మేరకు కొంత ధనాన్ని సహాయం చేస్తామని సభ్యులు అంతమంది ఏకగ్రీవ తీర్మానించారు

## ఆశ వర్కర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**సాలూరు విశాఖ సమాచారం:** ఆశా వర్కర్స్ అని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సి ఐ టి యు నాయకులు నిర్మల మంజుల కే పార్వతి ఒక ప్రకటనలో తెలిపారు మండలం గురువు నాయుడుపేట పిహెచ్సి పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు ప్రభుత్వ వైద్యాధికారులకు మెమొండం సమర్పించారు ఆశా వర్కర్స్ కి కనీస వేతనము ఉద్యోగ భద్రత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పిఎఫ్ ఈఎస్ఐ వర్తింప చేయాలని కోరారు న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని వర్కర్స్ అండ్ డెల్ పర్స్ యూనియన్ నాయకులు కోరారు



## వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కు మీన మేషాలు..



**రాజమహేంద్రవరం :** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణలో తాత్సారం, సేకరించిన భూమికి విలువ పెంచి నిబంధనలకు విరుద్ధంగా చెల్లించినట్లు కాగ్ నివేదిక పేర్కొంది. సకాలంలో భూసేకరణ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. మార్చి 2023 నాటికి 54,646 ఎకరాలు సేకరించలేదని జలవనరుల శాఖ గణాంకాలు స్పష్టం చేశాయి. అసైన్డ్/డీపట్టా భూములు సేకరిస్తే ఆ యాజమానులకు పరిహారం చెల్లించాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. భూసేకరణ విస్తీర్ణం పెరిగితే ప్రాజెక్టు వ్యయం కూడా పెరుగుతుంది. దీంతో ప్రభుత్వంపై అదనపు భారం పడుతుంది. భూసేకరణకు సంబంధించిన ప్రతి అంశాన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉన్నా తీవ్ర జాప్యం చేశారు. 2006 సెప్టెంబరు ఉంచి 2016 ఏప్రిల్ మధ్య కొవ్వూరు, రాజమహేంద్రవరం, ఏలూరు భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు 20 గ్రామాలకు సంబంధించి భూసేకరణ షెడ్యూల్ చేసిన తేదీ నుంచి ప్రాథమిక నోటిఫికేషన్ ప్రచురణకు గరిష్ఠంగా 99 నెలల కాలం తీసుకున్నారు.


**సరైన దస్త్రాలు లేకుండానే**

కొవ్వూరు భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ ఆమోదించిన అవార్డుల జాబితాలో కోండ్రుకోటలోని 90.95 ఎకరాలు 79 మంది పేరుదో ఉండగా.. ఇదే జాబితా రాజమహేంద్రవరంలోని భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ అవార్డుల్లోనూ ఉన్నట్లు గుర్తించారు. ఆయా లబ్ధిదారులకు సంబంధించి ఎటువంటి యాజమాన్య హక్కు పత్రాలు లేకపోవడం గమనార్హం.

**నిబంధనలు అతిక్రమించి..**

మార్కెట్ విలువపై ఏటా 12 శాతం చొప్పున గణించి ఇవ్వాల్సి ఉండగా దేవీపట్నం మండలంలో అందుకు విరుద్ధంగా చెల్లించారు. దేవీపట్నం మండలంలోని తొయ్యేరు, దండంగి పరిధిలో చెల్లించాల్సిన పరిహారంకంటే రూ.3.41 కోట్లు అధికంగా ఇచ్చారు..వివిధ వివాదాలు, కేసుల కారణంగా రాజమహేంద్రవరం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు రూ.55.87 కోట్లలో రూ.33.87 కోట్లు విశాఖపట్నంలోని అథారిటీలో జమ చేశారు. మిగిలిన మొత్తం రూ.22 కోట్లు కూడా అక్కడే జమ చేయాలని న్యాయస్థానం ఆదేశాలున్నా అప్పటి అధికారి తొమ్మిది మంది గిరిజనేతరులకు రూ.4.81 కోట్లు, 18 మంది అనర్హులకు రూ.14.71 కోట్లు (మొత్తం రూ.19.52 కోట్లు) 2019 జులై నుంచి 2022 జనవరి మధ్య చెల్లింపులు చేశారు. అనర్హులకు చెల్లించిన మొత్తాన్ని రికవరీ చేయడంలో, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడాన్ని సైతం కాగ్ తూర్పారబట్టింది.

## ఉసురుతీసిన వేధింపులు



**కోటనందూరు :** ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నారు. భర్త సైతం ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు..కానీ అటు భర్తతో పాటు అత్తింటివారి వేధింపులు తీవ్రమవడంతో కుమారుడితో సహా చెరువులో దూకి ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డారు. మహిళా దినోత్సవం రోజున కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కాకరాపల్లి శివారు తమ్మయ్య చెరువులో ఈ ఘటనకు పాల్పడగా సోమవారం వెలుగుచూసింది. బంధువులు, కోటనందూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

రాజమహేంద్రవరం గ్రామీణం ధవళేశ్వరానికి చెందిన నెల్లి భాగ్యలక్ష్మి(34) ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ పూర్తిచేశారు. నాలుగేళ్ల క్రితం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప పెద బొడ్డేపల్లికి చెందిన వడిశల దుర్గాప్రసాద్‌తో వివాహమైంది. ఆయనకు ఇది రెండో వివాహం. వీరికి కుమారుడు సాయి ఇషాన్ (3) ఉన్నాడు. ఇటీవల డీఎస్సీలో దుర్గాప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించి రోలుగుంట మండలంలో పనిచేస్తున్నాడు. కొంత కాలంగా భర్త, అత్తింటివారు భాగ్యలక్ష్మిని వేధింపులకు గురిచేస్తున్నారని తల్లి రత్నం, సోదరుడు ఉదయ్‌సాగర్ ఆరోపిస్తున్నారు. ఇటీవల నానమ్మ మృతిచెందడంతో భాగ్యలక్ష్మి ధవళేశ్వరం వచ్చి, 7న వెళ్లిపోయారు. 8 నుంచి వారు కనిపించకపోవడంతో ధవళేశ్వరం పోలీసులకు ఫిర్యాదుచేశారు. సోమవారం నర్సీపట్నంలో ఫిర్యాదు చేయడానికి బయల్దేరారు. ఈ క్రమంలోనే తమ్మయ్యచెరువులో ఇరువురి మృతదేహాల సమాచారం అందడంతో పరిశీలించి వారివేనని గుర్తించారు. భర్త దుర్గాప్రసాద్, మామ, ఇతర కుటుంబ సభ్యుల వేధింపుల వల్లే భాగ్యలక్ష్మి బిడ్డతో సహా ఆత్మహత్యకు పాల్పడిందని ఉదయ్‌సాగర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బాలిక అనుమానాస్పద మృతి



**నిడదవోలు :** పుట్టినరోజు వేడుకలు చేసుకొని ఒక్కరోజు కూడా గడవకముందే ఓ బాలిక అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన నిడదవోలు మండలంలోని రాయిపేటలో ఆదివారం చోటుచేసుకుంది. బాలిక తండ్రి ఫిర్యాదుతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిడదవోలు ఎస్సై జగన్‌మోహనరావు తెలిపిన వివరాల మేరకు.. పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణం, వీరభద్రపురానికి చెందిన ఆకుల ప్రసాద్‌బాబు, శాంతి దంపతుల కుమార్తె ఐశ్వర్య (13) తణుకు బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ వసతిగృహంలో ఉంటోంది. తల్లిదండ్రులిద్దరూ కుటుంబ కలహాల కారణంగా ఏడేళ్లుగా విడివిడిగా జీవనం సాగిస్తున్నారు. తండ్రి రైల్వేలో గ్యాంగ్ మెన్‌గా పనిచేస్తూ వీరభద్రపురంలో, తల్లి నిడదవోలులోని రాయపేటలో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. అయితే ఈ నెల 7న బాలిక పుట్టినరోజు కావడంతో రాయపేటలోని తల్లి వద్దకు వచ్చింది. పుట్టిన రోజు జరిగి ఒక్కరోజు కాకమునుపే ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బాలిక మృతదేహాన్ని నిడదవోలు నుంచి తండ్రి వద్దకు తరలించారు. ప్రసాద్ సోమవారం తణుకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. అక్కడి సిబ్బంది సూచనలతో నిడదవోలు వచ్చి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై జగన్‌మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలులోని సామాజిక ఆసుపత్రికి తరలించారు.

## జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**రాజమహేంద్రవరం :** నకిలీ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగంలో చేరారనే ఆరోపణలతో ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ హేమలతను కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ సస్పెండ్ చేశారు. ఆమెకు సహకరించిన సీనియర్ అసిస్టెంట్ అమర్‌కాంత్‌ను ఆర్డీ కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఆదేశాలిచ్చారు. కాకినాడలో కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసే వినయ్‌సంపత్ కొవిడ్ సమయంలో మృతి చెందారు. అతడిని రెగ్యులర్ ఉద్యోగిగా చూపించి నకిలీ పత్రాలు సృష్టించారు. అప్పటికే ఖాళీలున్న రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో కారుణ్య నియామకం పొందారు. దీనిపై గతేడాది సెప్టెంబర్‌లో కొందరు కాకినాడ డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేయగా డిసెంబర్‌లో విచారణ జరిగింది.

## మా వర్గాన్ని ఎస్సీలో చేర్చండి.. ఎమ్మార్వోకు వినతి



**పెరవలి :** పెరవలి గ్రామానికి చెందిన బేడబుడ్గజంగం వర్గానికి చెందిన వారిని ఎస్సీ సామాజిక వర్గంలో చేర్చాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం గ్రామాల్లో కులాలకు సంబంధించిన సర్వే నిర్వహిస్తున్నారని, తమను ఎస్సీ వర్గంలో నమోదు చేయాలని కోరారు. నాయకులు పేర్ల నాగులు, పీడీ ప్రసాద్, నీరుకొండా నాగరాజు, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, వెంకన్న తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## సజావుగా జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలు



**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో 2024 205 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం. అటవీ శాఖ. ట్రైబల్ వెల్ఫేర్. పంచాయతీరాజ్. ఈ ఐదు శాఖాలలో పలు అభివృద్ధి పనులు చేయుటకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం. 56. కోట్ల 32 లక్షల 96 వేల 094 వందల రూపాయల ఖర్చుతో పనులు జరిగాయి ఈ ఐదు శాఖల ఐదు పనులకు గాను ఖర్చు 31 కోట్ల 38 లక్షల 807 రూపాయలు పనిముట్లతో పని చేసినవి ఒక కోటి 43 లక్షల 950 రూపాయలు మొత్తం 4 102 పనులకు గాను నేడు సామాజిక తనిఖీలు జరిగినాయి సామాజిక తనిఖీల్లో ఎటువంటి ఎటువంటి అవకతవకలు లేవని పనుల్లో కూడా సక్రమంగా ఉన్నాయని సామాజిక తనిఖీ అధికారులు వెల్లడించారు ఈ సామాజిక తనిఖీల్లో పిడి విద్యాసాగర్. ఏపిఎం సన్యాసినాయుడు. ఏపీ డి పవన్. విజిలెన్స్ అధికారులు. ఎస్ఆర్పీలు. డిఆర్పిలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## వితంతువులకు చీరల పంపిణీ చేసిన విజయ్




**తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం విశాఖ సమాచారం ప్రతినిధి( శివకృష్ణ):తాళ్లపూడి :** దళితుల వీధిలో కొడమంచిలి నాగరాజు కుమారుడు కొడమంచిలి విజయ్ కుమార్ తన కుమార్తె కొడమంచిలి మన్విత పుట్టినరోజు సందర్భంగా సుమారు 50 మందికి భర్త లేని వితంతువుల కు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వృద్దులకు వితంతువులకు మావంతు మాకుటుంబం తరుపున సహాయం చేయడం మాకు ఎంతో సంతృప్తి ఇస్తుందని తెలియజేసారు ఈ కార్యక్రమం లో సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్స్ సైమన్ దైవ కృపవరం , విన్సన్ , కొడమంచిలి సాల్మాన్ రాజు , మల్లిపూడి సాల్మన్ మరియు బంధువులు కొడమంచిలి దుర్గారావు , ఉంద్రాజవరపు భాస్కరరావు అభిమానులు పాల్కొన్నారు.

## రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలి

**రైల్వే కన్సెషన్ పాస్‌లను పునరుద్ధరించాలని మరియు ఎన్ హెచ్ టోల్ ఫీజు నుండి మినహాయింపు ఇవ్వాలని ఏఐ ఎన్ ఈ ఎఫ్ డిమాండ్ !**



**విజయవాడ :** దేశంలోని అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు రాయితీ రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని ఆల్ ఇండియా న్యూస్‌పేపర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్( ఏఐ ఎన్ఈ ఎఫ్ ) మంగళవారం ఇక్కడ ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కోవిడ్ -19 కారణంగా జర్నలిస్టులకు రాయితీ రైల్వే పాస్‌లను రద్దు చేస్తున్నట్లు రైల్వే మంత్రి మార్చి 2020లో ప్రకటించారని, ఇప్పటివరకు సౌకర్యాలను పునరుద్ధరించలేదని ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

దేశంలోని జర్నలిస్టులు సుదీర్ఘ పోరాటం తర్వాత అప్పటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ చివరకి రైల్వే పాస్‌లను మంజూరు చేసారు , కానీ రైల్వేలు వారికి ఆ సౌకర్యాన్ని కోవిడ్ -19 సమయంలో రద్దుచేసి ఇప్పటి వరకు పునరుద్ధరించాకుండా వుందని , రేయింబవళ్ళు ప్రభుత్వ కార్యక్రమాలు ,సామాజిక కార్యక్రమాల్లో పూర్తిగా అంకిత భావంతో వుండే జర్నలిస్టులకు వున్న వసతిని రద్దు చెయ్యటం అన్యాయమని ఆయన విచారం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల ప్రోత్సాహకాలను ఇచ్చి ప్రోత్సహించటం మంచిదే కాని వారి ప్రోత్సాహకాలతో పోలిస్తే దేశంలోని జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను అందించడం అంత ఖరీదైనది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

రైల్వేలు చాలా సంవత్సరాలుగా జర్నలిస్టులకు 50 శాతం రాయితీతో పాస్‌లను అందిస్తున్నాయని, జర్నలిస్టులు తమకు వంద శాతం రాయితీ లభిస్తుందని ఆశిస్తున్నసమయంలో పూర్తీ గా రద్దుచేసి ఆరేళ్ళు గడుస్తున్న ఆ సౌకర్యాన్ని తిరిగి పునరిద్ధరించక పోవటం అన్యాయం అని పూర్ణచంద్ర రావు విచారం వ్యక్తం చేసారు . కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఈ సమస్య ఒక ముఖ్య మైనదిగా భావించి , జర్నలిస్టులను ప్రత్యేక వర్గంగా పరిగణించి వారికి పాస్‌లను పునరుద్ధరించాలని వెంటనే పార్లమెంట్ బడ్గెట్ సమావేశాలు ముగిసేలోగా ప్రకటించాలని ఏ ఐ ఎన్ఈ ఎఫ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. అలాగే రేయంబవాళ్ళు విదినిర్వహణే కర్త్యంగా భావిస్తున్న మిలిటరీ, పారామిలేటరీ మరియు ఇతర దళాల వంటి వారికి జాతీయ రహదారుల పై వున్న టోల్‌గేట్ ఫీజు మినహాయింపులానే అలాంటి వృత్తిలో వున్నజర్నలిస్టుల వాహనాలను కూడా మినహాయించాలని ఆయన కేంద్ర జాతీయ రహదారుల మరియు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఏపీఈపిడిసిఎల్ డిపార్ట్మెంట్ ద్వారా పాడి గేదెలకు భీమా అందించుట



**విశాఖ సమాచారం :ప్రతినిధి (శివకృష్ణ ) తాళ్లపూడి ::** తాళ్లపూడి మండలం పెద్దేవం మరియు సూరయ్యపేట గ్రామాల్లో ఇటీవల విధ్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పాడే గేదెలకు సంబంధించి ఏపీఈపీడీసీఎల్ ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ ను పాడి రైతులు 1. అడ్డా చిన్నారాములు, సూరయ్యపేట గ్రామం రూ. 300000/- లు, 2. దాసరి సుబ్బారావు, సూరయ్యపేట రూ. 80,000/- లు, 3. వానిమిరెడ్డి దుర్గా ప్రసాద్ రూ. 80,000/- లు క్లయిమ్ అందజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు .ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి , ఏఎంసి నాదెళ్ల శ్రీరామ్ , సిద్దా దుర్గాప్రసాద్ , కొటారు వెంకట్రావు , బోడపాటి గంగరాజు , కోడి శంకరం , ఇందుగుల రామకృష్ణ , తిగిరిపల్లి కనకరత్నం , బట్టు రమేష్ , బూరయ్య , బట్టు రమేష్ , ఎన్. శ్రీను , అన్నమరెడ్డి రమణ , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఏడి, మరియు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు జీవితాన్ని ఆవిష్కరించిన “పొలం గట్ల వెంట“

**- బండ్ల మాధవ రావు రచన ఆవిష్కరణ**
**- అభినందించిన ఆచార్యులు, వక్తలు**
**ఆంధ్రవిశ్వవిద్యాలయం, మార్చి 10:**



**విశాఖపట్నం (విశాఖ సమాచారం):** గ్రామీణ భారతావనిని, రైతు జీవితాన్ని ఆవిష్కరిస్తూ రచయిత బండ్ల మాధవ రావు రచించిన “పొలం గట్ల వెంట“ పుస్తకావిష్కరణ సభ మంగళవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగం సమావేశ మందిరంలో జరిగింది. రైటర్స్ అకాడమి అద్యక్షులు వి.వి రమణ మూర్తి ముఖ్య అతిధిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. పొలాన్ని హలాన్ని మనం మరచిపోతున్న రోజుల్లో రైతుల జీవితాన్ని ప్రతిబింబిస్తూ చేసిన ఈ రచనలు హృదయాలను తట్టే విధంగా ఉన్నాయన్నారు. పొలాన్ని మరచిపోతే విధ్వంసాన్ని చూస్తామని, అన్నం దొరకని పరిస్థితి తెచ్చుకోరాదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మాధవ రావు రచించిన ఈ పుస్తకం ఒక దిక్సూచిగా నిలుస్తుందన్నారు. రైతుల కన్నీళ్ల కధను 50 కవితలుగా అందించి, సమాజాన్ని ఆలోచింపచేసే రచనలు చేసిన రచయితను అభినందించారు. విశ్వహిందీ పరిషత్ జాతీయ అద్యక్షులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల బాధలు, బరువులు మోసి రచయిత బండ్ల మాధవ రావు ఈ కవితా సంపుటిని తీసుకువచ్చారన్నారు. చిరిగిన, ఛిద్రమైన రైతుల జీవితాలకు దర్పణాలుగా ఈ కవితా సంపుటి నిలుస్తుందన్నారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్ర అప్పారావు మాట్లాడుతూ రైతుల కన్నీళ్లు, కష్టాలను తన కలంలో ఉంచి కవితలను రచించారా అనే సందేహం కలుగుతోందన్నారు. రైతుల జీవితాలను లోతుగా పరిశీలించి, పరిశోధించి కవితలుగా రూపం ఇచ్చారా అనిపిస్తోందన్నారు. బండ్ల మాధవ రావు సాహిత్యంపై తెలుగు విభాగంలో పరిశోధనలు జరిపిస్తామని ప్రకటించారు. విశ్రాంత ఆచార్యులు వెలమల సిమ్మన్న మాట్లాడుతూ మానవీయ కోణంలో ఆయన రచనలు చేసిన విధానం, కవితల వెనుక ఉన్న భావోద్వేగాలు, సంఘటనలు, సందర్భాలను వివరించారు. లోక్ నాయక్ పురస్కార గ్రహీత ఆచార్య మీగడ రామలింగ స్వామి మాట్లాడుతూ మాధవ రావు పేరుకు తగ్గట్టుగా మానవత్వాన్ని స్పృశిస్తూ చేసిన ఈ రచన విశిష్టతను వివరించారు. కల్మషం లేని హృదయంతో మాటలకు రావాలని చెప్పిన సందర్భం, కృషివలుడు రైతన్న గురించి, దర్శించి రాసిన విధానం ఎంతో ప్రత్యేకమన్నారు. ఇది అనుభవ పూర్వకంగా చేసిన రచనగా తాను భావిస్తున్నానన్నారు.

హిందీ విభాగాధిపతి ఆచార్య నల్ల సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ఆవేదనలను ఆవిష్కరిస్తూ 50 కవితలతో తీర్చిదిద్దిన ఈ కవితా సంపుటి ఆవిష్కరణ ఏయూలో జరపడం, తమ విద్యార్థులకు విభిన్న అంశాలపై అవగాహన పెంచడానికి ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. సాహిత్యం, సమాజం మధ్య సంబంధాలను మరింత వివరించేదిగా ఈ రచన నిలుస్తుందన్నారు. సాహిత్య విమర్శకులు గొట్టుముక్కల మురళి ప్రసాద్ పుస్తకంలో కవితలపై తన అభిప్రాయాలను వివరించారు. కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం, సాహిత్యాభిమానులు, కవులు, వర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రచయిత బండ్ల మాధవ రావు దంపతులను సత్కరించారు.

## సజావుగా జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

**అనంతగిరి విశాఖ సమాచారం న్యూస్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో 2024 205 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం. అటవీ శాఖ. ట్రైబల్ వెల్ఫేర్. పంచాయతీరాజ్. ఈ ఐదు శాఖాలలో పలు అభివృద్ధి పనులు చేయుటకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం. 56. కోట్ల 32 లక్షల 96 వేల 094 వందల రూపాయల ఖర్చుతో పనులు జరిగాయి ఈ ఐదు శాఖల ఐదు పనులకు గాను ఖర్చు 31 కోట్ల 38 లక్షల 807 రూపాయలు పనిముట్లతో పని చేసినవి ఒక కోటి 43 లక్షల 950 రూపాయలు మొత్తం 4 102 పనులకు గాను నేడు సామాజిక తనిఖీలు జరిగినాయి సామాజిక తనిఖీల్లో ఎటువంటి ఎటువంటి అవకతవకలు లేవని పనుల్లో కూడా సక్రమంగా ఉన్నాయని సామాజిక తనిఖీ అధికారులు వెల్లడించారు ఈ సామాజిక తనిఖీల్లో పిడి విద్యాసాగర్. ఏపిఎం సన్యాసినాయుడు. ఏపీ డి పవన్. విజిలెన్స్ అధికారులు. ఎస్ఆర్పీలు. డిఆర్పిలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై నిర్వహించిన కార్యకర్తల సమావేశం



**విశాఖపట్నం (విశాఖ సమాచారం):** ప్రజా సమస్యల పరిష్కారంలో జనసైనికులు నిరంతరం చురుకైన పాత్ర పోషించాలని, సభ్యత్వ నమోదు జనసేన పార్టీ నియోజకవర్గఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ పల్లె ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం అధికారులు జనసైనికులు ముందుండాలని, ప్రజల పక్షాన పోరాటం చేయాలని ఆయన సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. జనసేన. పార్టీ శక్తిని చాటేలా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని, సువర్ణ రాజు కోరారు. యువత, మహిళలు, మేధావులను పార్టీలోకి ఆహ్వానించాలని తెలిపారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు, జన సైనికులు ఐక్యమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, .రాజకీయాలు సేవా దృక్పథంతో అధికారం మాత్రమే కాదని, సామాజిక మార్పు కోసం చేసే నిరంతర కృషి అని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొవ్వూరు పాడు ప్రగడ రాంబాబు, భీమోలు గంద్రోతు. ఉమామహేశ్వరరావు, వడ్డీ రామలీల ధర్, చిట్యాల పగడాల మల్లేశ్వరరావు, గంగోలు గేరా ఫణీంద్ర, గెద్దాడ సత్యనారాయణ, వీర మహిళ, శాంత, సూర్య భగవాన్, నాగేంద్ర జనసేన సైనికులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి నిర్మూలించాలి



**విశాఖపట్నం (విశాఖ సమాచారం):** ఆంధ్ర యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష ఈ రోజుకు 24 వ రోజుకు చేరింది. అతిథి అధ్యాపకులను ఆర్ట్స్ కళాశాల నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరియు సైన్స్ మరియు ఇతర కళాశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పని చేయవలసిన అవసరం ఉంది . కానీ వీరు గంటకి మాత్రమే వేతనాన్ని చెల్లిస్తున్నారు .ఈ రకంగా వెట్టి చాకి అనేది ఆంధ్ర యూనివర్సిటీలో అతిథి అధ్యాపకుల చేత చేయిస్తున్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్టులకు 57000 మరియు ఎగ్జెంట్ మరియు పిటిపి ఆచార్యులకు 80000 పైగా ఆంధ్ర యూనివర్సిటీ వేతనాలు అందిస్తుంది. అందువలన రాజ్యాంగంలో పొందపరచిన ఆర్టికల్ 23 ని అమలు చేయటం లేదని మనకి స్పష్టంగా కనబడుతుంది. అందు వలన వెట్టి చాకరి విధానాన్ని నిర్మూలించాలని ఈ సందర్భంగా అతిథి అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ కోరుతున్నారు . ఈ కార్యక్రమంలో శేషు ,పవన్ మురళి ,కళ్యాణి ద్రాక్షయని, దివ్య, కోమలి, చందన ,రజిని , శిరీష్ , ఫణి, ముసుగు ప్రసాద్, వీరేంద్ర, ప్రశాంత్, కిరణ్, త్రినాధ్, నారాయణ ,వెంకట్ కృష్ణవేణి , గిరీష్ దుర్గ సులోచన , మ్యాథ్యూస్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ మహిళా దినోత్సవం

**విశాఖ సమాచారం: ప్రతినిధి (శివ కృష్ణ) :**




**తాళ్లపూడి, పైడిమెట్ట, మార్చి 8:** మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించినట్లు మండల ప్రధాన కార్యదర్శి ఎం శోభన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ కమిటీలో మహిళా సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి వారిని దుస్సాలువా, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మాట్లడుతూ మహిళలు నేడు అన్నిరంగాల్లో రాణించడం శుభపరిణామం అన్నారు. మహిళలను గౌరవించడం, వారిని కాపాడడం, వారి హక్కులను పరిరక్షించడం, వారి అభివృద్ధికి పాటుపడడం అందరి బాధ్యత అన్నారు. మహిళ లేనిదే మానవుడే లేడని అన్నారు. మండల అధ్యక్షులు కొయ్య ప్రసాదరావు, సభ్యులు జి కృష్ణ, మూర్తి, భాస్కర్, నాని, వికె రాజు, శంకరం, జిల్లా కార్యదర్శి రాజ శేఖర్ సనపల కార్యక్రమంలో ఉన్నారు. మహిళా కమిటీ సభ్యులు రమాదేవి, శేషాబాయమ్మ, కనక దుర్గ, పద్మావతి లను సత్కరించారు.

## ఆపదలో ఉన్న స్నేహితుడికి సహాయం



**విశాఖ సమాచారం: ప్రతినిధి( శివకృష్ణ ) :** ఏలూరు నుంచి తాళ్ళపూడి వస్తుండగా మార్గ మధ్యలో దూబచర్ల హైవేపై వేగంగా వస్తున్న కారు వెనుక ఢీకొని ఆటో బోల్తాపడి యాక్సిడెంట్ జరిగి హాస్పిటల్ లో వారం రోజుల పాటు ట్రీట్మెంట్ తీసుకుని ఇంటికి చేరుకున్న ప్రక్కిలంక వాస్తవ్యుడు ముప్పిడి కిరణ్ కుమార్ కు 25 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని తన పదో తరగతి క్లాస్‌మేట్స్ తెలిపారు. కిరణ్ తో పాటుగా తన భార్యకు కూడా శరీరమంతా గాయాలయ్యి దాదాపు నెల రోజుల పాటు లేచి నడవలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. కారు వేగంగా ఢీకొట్టడంతో ఇద్దరికీ శరీరమంతా తీవ్ర గాయాలు కావడంతో పాటుగా ఆటో కూడా దెబ్బతిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మెడిసిన్, వైద్య ఖర్చులతో పాటుగా కుటుంబ పోషణ నిమిత్తం తమ పదో తరగతి బ్యాచ్ నుంచి 25 వేల రూపాయలు సేకరించామన్నారు. తమ బ్యాచ్ లోని మిత్రులకు ఎవరికైనా ఆపద వచ్చినా స్పందిస్తామని, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తోటివిద్యార్థుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి బ్యాచ్ మిత్రుల ద్వారా ప్రతి నెలా కొంత అమౌంట్ సేకరించి జాయింట్ అకౌంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సహాయం చేసిన తన స్నేహితులకు కిరణ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఊబ రాములవ, గెద్దం గణేష్, పిల్లి వెంకటరమణ, తోట నాగభూషణం, సనపల రాజశేఖర్, అక్కాబత్తుల నవీన్, కూన వెంకటేష్ పాల్గొన్నారు.

## భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి



**తాళ్లపూడి మండలం విశాఖ సమాచారం :ప్రతినిధి (శివకృష్ణ ) :** పైడిమెట్ట, మార్చి 10: మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు మంగళవారం భారతదేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు ఆమె గురించి వివరించారు. ఈమె మహారాష్ట్రలో రైతు కుటుంబంలో పుట్టింది.

సావిత్రిబాయి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, కుల, మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య. నిరక్షరాస్యురాలు. భర్తే ఆమెకు తొలి గురువు. భర్త దగ్గర చదువు నేర్చుకొని తర్వాత ఉపాధ్యాయ శిక్షణ పొంది భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అయ్యింది. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుంది అని నమ్మిన వ్యక్తి. భర్తతో కలిసి మొట్టమొదటి సారిగా బాలికల పాఠశాల ప్రారంభించింది. పాఠశాల నడపడంలో ఎన్నో అడ్డకులను అధిగమించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడింది. మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి సంభవించినపుడు దళితులు, పేదల కోసం జోలె పట్టి విరాళాలు సేకరించి వారికి సేవచేసింది. వ్యాధి సోకిన చిన్న పిల్లల కోసం వైద్య శిబిరాలు నడిపింది. దుర్భర కరవు పరిస్థితుల్లో రోజుకు 2వేల మందికి భోజనం పెట్టి ఆదుకుంది. ప్లేగు వ్యాధి సోకిన చిన్న పిల్లలను చంకన వేసుకొని వైద్య సేవలు అందించింది. చివరికి అదే వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించింది. అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## యువ ప్రెస్ టీం వార్తలకు స్పందించిన అధికారులు.




**తాళ్లపూడి : కొవ్వూరు విశాఖ సమాచారం :ప్రతినిధి (శివకృష్ణ )** ఇసుక ర్యాంపుల నుండి వచ్చే ఇసుక లారీల వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాళ్లపూడి యువ ప్రెస్ టీంలో వచ్చిన వార్తలకు స్పందించిన కొవ్వూరు ఆర్డీవో ఎన్ రాజా రమేష్ మరియు మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య. మంగళ వారం తాళ్లపూడి రెవెన్యూ కార్యాలయానికి విచ్చేసిన ఆయన యువర్ ప్రెస్ టీం సభ్యులతో మాట్లాడుతూ వాహనదారులను ఇబ్బంది పెడుతూ లారీలపై ఓవర్ లోడ్ ఇసుక రవాణా జరిపితే ఇసుక ర్యాంపు యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ కు టార్పాలిన్ పూర్తిగా కట్టుకోవాలని, అలాగే ఓవర్ లోడు వేసిన లారీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు మూడు రోజుల్లో ర్యాంపులు పరిశీలించడం జరుగుతుందని ఇసుక రవాణా విషయంలో అవకతవకలు గుర్తించినట్లయితే చర్యలు తప్పవని అన్నారు. కొవ్వూరు ఆర్డీవో గా బాధ్యతలు తీసుకున్న అనంతరం తాళ్లపూడి మండల రెవెన్యూ కార్యాలయం మంగళవారం సందర్శించినట్లు ఆయన తెలిపారు.

# క్రీడా సినిమా సమాచారమ్

## ఒక మామూలు టీచర్ కోచింగ్‌తో వేల కోట్లు ఎలా




భారతదేశంలోని ఎడ్యు-టెక్ రంగంలో ఒక సంచలనం సృష్టించిన పేరు అలఖ్ పాండే. ఒక సాధారణ ఫిజిక్స్ టీచర్‌గా కెరీర్ ప్రారంభించి నేడు వేల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగిన ఆయన ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ ప్రయాణాన్నే నెట్‌ఫ్లిక్స్ -ఫిజిక్స్ వాలా- పేరుతో ఒక సిరీస్‌గా మలచి ప్రేక్షకులకు అందించింది. ఈ సిరీస్ స్ట్రీమింగ్ ప్రారంభమైనప్పటి నుండి సోషల్ మీడియాలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి నేపథ్యం నుండి వచ్చిన ఒక వ్యక్తి విద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఎలా పోరాడారో ఇందులో చూపించారు. భారతదేశంలోని ఎడ్యు-టెక్ రంగంలో ఒక సంచలనం సృష్టించిన పేరు అలఖ్ పాండే. ఒక సాధారణ ఫిజిక్స్ టీచర్‌గా కెరీర్ ప్రారంభించి నేడు వేల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగా ఎదిగిన ఆయన ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. ఈ ప్రయాణాన్నే నెట్‌ఫ్లిక్స్ -ఫిజిక్స్ వాలా- పేరుతో ఒక సిరీస్‌గా మలచి ప్రేక్షకులకు అందించింది. ఈ సిరీస్ స్ట్రీమింగ్ ప్రారంభమైనప్పటి నుండి సోషల్ మీడియాలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి నేపథ్యం నుండి వచ్చిన ఒక వ్యక్తి విద్యార్థులకు నాణ్యమైన విద్యను తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఎలా పోరాడారో ఇందులో చూపించారు. అయితే ఈ సిరీస్‌పై విమర్శలు కూడా లేకపోలేదు. కొంతమంది నెటిజన్లు ఇది కేవలం అలఖ్ పాండే వ్యక్తిత్వాన్ని గ్లోరిఫై చేయడానికి తీసినట్లుగా ఉందని అభిప్రాయపడుతుండగా.. మరికొందరు మాత్రం విద్యార్థులపై ఆయనకున్న అంకితభావాన్ని మెచ్చుకుంటున్నారు. మేకింగ్ పరంగా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదని కొంతమంది టెక్నికల్ విమర్శలు చేసినా కానీ.. స్ఫూర్తినిచ్చే అంశాల పరంగా మాత్రం ఇది యువతను బాగా ఆకట్టుకుంటోంది. సాధారణ యూట్యూబ్ ఛానెల్ నుండి -యూనికార్న్ స్టార్టప్- వరకు ఆయన సాగించిన పోరాటం ప్రతి అడుగులోనూ కనిపిస్తుంది. విద్యార్థుల జీవితాలను.. కోచింగ్ సెంటర్ల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడంలో -కోటా ఫ్యాక్టరీ- సిరీస్ కూడా ఒక మైలురాయిగా నిలిచింది. రాజస్థాన్‌లోని కోటా నగరంలో ఐఐటి-జేఈఈ శిక్షణ పొందే విద్యార్థుల మానసిక సంఘర్షణను.. అక్కడి హాస్టల్ జీవితాన్ని ఈ సిరీస్ అద్భుతంగా ఆవిష్కరించింది. బ్లాక్ అండ్ వైట్ ఫిల్టరింగ్‌లో చిత్రీకరించిన ఈ సిరీస్.. విద్యార్థుల జీవితాల్లోని రంగులేని నిస్తేజమైన స్థితిని ఆవిష్కరిస్తూ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని ఇచ్చింది. కోటా ఫ్యాక్టరీలో జీతూ భయ్యా పాత్ర ఎంతగా పాపులర్ అయ్యిందో.. ఇప్పుడు ఫిజిక్స్ వాలాలో అలఖ్ పాండే పాత్ర కూడా అంతే చర్చనీయాంశమైంది. ఈ రెండు సిరీస్‌లు కూడా భారతీయ విద్యా వ్యవస్థలోని లోపాలను, విద్యార్థులపై ఉండే సామాజిక ఒత్తిడిని చర్చిస్తాయి. నెట్టింట ఈ రెండు సిరీస్‌లను పోలుస్తూ జరుగుతున్న చర్చలు, ఎడ్యుకేషన్ బ్యాక్‌డ్రాప్ ఉన్న కథలకు ఎంత డిమాండ్ ఉందో స్పష్టం చేస్తున్నాయి.

## దళపతితో త్రిష చేసిన సినిమాలెన్నీ?



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ పొలిటికల్ ఎంట్రీ వివాదాల నిలయంగా మారుతూ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. టీవీకే పార్టీని స్థాపించి సినిమాలకు గుడ్ బై చెబుతున్న విజయ్ తన చివరి సినిమాగా -జన నాయగన్-ని చేయడం, అది సెన్సార్ వివాదం కారణంగా రిలీజ్ అగిపోవడం తెలిసిందే. జనవరి 9న రిలీజ్ చేయాలని ప్లాన్ చేసుకున్న మేకర్స్‌కు సెన్సార్ వారు షాక్ ఇవ్వడంతో రిలీజ్ ఆగిపోయింది. సీబీఎఫ్‌సీ రివైజింగ్ కమిటీకి సిఫారసు చేయడంతో ప్రొడ్యూసర్స్ ఫైనల్‌గా సూచించిన కట్స్‌ని తొలగించి రివైజింగ్ కమిటీ ముందుకు తీసుకెళ్లారు.
మార్చి 9, మధ్యాహ్నం 2 గంటలకు రివైజింగ్ కమిటీ సినిమా చూడబోతోంది. సినిమా చూసి సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్టుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే వీలైతే ఇదే నెలలో సినిమాని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే విజయ్ భార్య సంగీత విడాకులు కోరుతూ కోర్టుని ఆశ్రయించడం, చెంగల్‌పట్టు జిల్లా ఫ్యామిలీ కోర్టుకు సమర్పించిన పిటీషన్‌లో విజయ్ ఓ నటితో సంబంధాన్ని కలిగి ఉన్నాడని ఆరోపణలు చేయడంతో త్రిష పేరు నెట్టింట వైరల్ అవుతోంది.
తాజాగా విజయ్, త్రిష కలిసి చెన్నైలోని ఓ వెడ్డింగ్ రిసెప్షన్‌లో పాల్గొనడంతో సోషల్ మీడియాలో త్రిష, విజయ్‌పై చర్చ జరుగుతోంది. వీరిద్దరి మధ్య ఏం జరుగుతోంది? ఎన్ని సినిమాలు చేశారు? ... ఏ సినిమా నుంచి వీరి జర్నీ మొదలైందనే చర్చ అభిమానులు, నెటిజన్‌ల మధ్య జరుగుతోంది.
2004 నుంచి 2024 వరకు విడుదలైన క్రేజీ సినిమాల్లో నటించారు. 2004లో -ఒక్కడు- ఆధారంగా రూపొందిన మూవీ -ఘిల్లి-. ధరణి డైరెక్ట్ చేసిన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకుని విజయ్, త్రిష కెరీర్‌లో మైలురాయిగా నిలిచి హిట్ పెయిర్ అనిపించుకున్నారు.
వీరిద్దరి కాంబినేషన్‌లో 2005లో -తిరుప్పాచ్చి- 2006లో -అతనొక్కడే- రీమేక్‌గా రూపొందిన -ఆది-, 2008లో -కురువి- వంటి బ్లాక్ బస్టర్ సినిమాలొచ్చాయి. మధ్యలో చాలా గ్యాప్ తీసుకున్న విజయ్, త్రిష కలిసి 2023లో లోకేష్ కనగరాజ్ రూపొందించిన -లియో-లో నటించారు. ఇక 2024లో వెంకట్ ప్రభు డైరెక్ట్ చేయగా విజయ్ డ్యుయెల్ రోల్‌లో నటించిన యాక్షన్ థ్రిల్లర్ -ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్- మూవీలోని స్పెల్ సాంగ్‌లో విజయ్‌తో కలిసి స్టెప్పులేసింది. ఇద్దరి కాంబినేషన్‌లో ఐదు సినిమాలు రూపొందితే అవన్నీ బ్లాక్ బస్టర్ హిట్‌లుగా నిలిచి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టాయి.
-కురువి- తరువాత వీరిద్దరు 14 ఏళ్లకు పైనే గ్యాప్ తీసుకున్నారు. సుదీర్ఘ విరామం తరువాత 2023లో -లియో-లో మళ్లీ కలిసి నటించారు. ప్రస్తుతం వీరిద్దరు రిలేషన్‌లో ఉన్నారని, ఆ కారణంగానే విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతూ చెంగల్‌పట్టు జిల్లా కోర్టులో పిటీషన్ దాఖలు చేసిందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. వీటిపై విజయ్ స్పందించడం లేదు. ఇండైరెక్ట్‌గా స్పందించినా విడాకుల వివాదాన్ని సీరియస్‌గా తీసుకున్నట్టుగా కనిపించకపోవడం గమనార్హం.

## 'స్పిరిట్'ని వెంటాడుతున్న దీపిక వివాదం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ మూవీ -స్పిరిట్-. సందీప్‌రెడ్డి వంగ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్ తొలి సారి పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ముందు దీపికా పదుకునే హీరోయిన్. కానీ పని గంటల కారణంగా తను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. దీనిపై సర్వత్రా చర్చ జరిగింది. దీనిపై దీపిక ఆసక్తికరంగా స్పందించింది కూడా ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని నేను అంగీకరించను అన్నారు.
భారతీయ చలన చిత్ర పరిశ్రమలో చాలా మంది సూపర్ స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నో ఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ చాలా మంది హీరోలు 8 గంటలే పనిచేస్తారన్నది అందరికి తెలిసిన విషయమే. అంతే కాదు వారిలో చాలా మంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరు- అంటూ అసలు విషయం బయటపెట్టింది. సూపర్ స్టార్లకు ఒక న్యాయం, హీరోయిన్‌లకు ఒక న్యాయమా? అంటూ ప్రశ్నించింది. ఈ వివాదం ముగిసి -స్పిరిట్- టీమ్ దీపిక స్థానంలో త్రిప్తి దిమ్రీని ఫైనల్ చేసుకుని షూటింగ్ కూడా మొదలు పెట్టేసినా ఇప్పటికీ దీపిక వివాదం -స్పిరిట్-ని వెంటాడుతూనే ఉంది. దీపిక వివాదంపై నెట్టింట గతంలో పెద్ద చర్చే జరిగింది. తనని సపోర్ట్ చేసిన వారు కొందరైతే -స్పిరిట్- టీమ్‌కు సపోర్ట్‌గా నిలిచిన వారు మరి కొందరు. భారీ క్రేజీ ప్రాజెక్ట్‌లకు పని గంటల విషయంలో శరతులు విధించడం కరెక్ట్ కాదని కొందరు, దీపికి ఇటీవలే తల్లైంది కాబట్టి ఆమెకు పని గంటల విషయంలో వెసులు బాటు కల్పించాలని మరి కొందరు వాదించారు. తాజాగా ఈ వివాదంపై కరీనా కపూర్ ఇండైరెక్ట్‌గా స్పందించారు. వర్క్ లైఫ్ సమతుల్యత గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను గర్భవతిగా ఉన్నప్పుడు, ఇద్దరు పిల్లలని చూసుకునే సమయంలోనూ వర్క్ లైఫ్‌ని సమతుల్యంగా ఉండేలా చూసుకున్నాను. దానికి నా జీవిత భాగస్వామి ఇచ్చిన మద్దతు ముఖ్య పాత్ర పోషించిందని తెలిపింది. అంతే కాకుండా అంగీకరించిన సినిమా షెడ్యూల్స్ విషయంలో ప్రొడ్యూసర్స్‌తో పూర్తి స్పష్టత కలిగి ఉన్నానని తెలిసింది. నటీనటులకు వృత్తిపరమైన కట్టు బాట్లు ముఖ్యమైనవేనని చెబుతూనే కుటుంబానికి సమయాన్ని కేటాయించడం కూడా ప్రధానం అని స్పష్టం చేసింది.అనన్య పాండే కూడా దీనిపై స్పందించి క్లారిటీ ఇచ్చింది. దీపికి అంకిత భావం ఉన్న నటి. నేను ఆమెతో కలిసి -గెహ్రైయాన్-లో నటించాను. అప్పుడు దీపిక ఎలాంటి డిమాండ్‌లు చేయలేదు.

## ఇది కదా ఛాంపియన్ ఆట: షాహిద్ అఫ్రిది



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియాపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ప్రశంసల జల్లు కురిపించాడు. ఇది కదా ఛాంపియన్ ఆట అంటే అని కొనియాడాడు. ఈ టోర్నీలో టీమిండియా ప్రయాణం గొప్పగా సాగిందని, ఈ విజయానికి వారు పూర్తి అర్హులని తెలిపాడు. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 96 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ విజయాన్ని తక్కువ చేస్తూ పాకిస్థాన్ మాజీ ఆటగాళ్లంతా భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కగా... అఫ్రిది మాత్రం ప్రశంసల జల్లు కురిపించాడు. భారత్ విజయాన్ని కొనియాడుతూ ఎక్స్‌వేదికగా అఫ్రిది ఓ వీడియోను ట్వీట్ చేశాడు. 'టీ20 ప్రపంచకప్ ముగిసింది. ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలవడానికి పూర్తి అర్హత ఉంది. వారి కాంబినేషన్ అద్భుతం. తుది జట్టులో ఉన్న ఆటగాళ్లే కాకుండా.. బెంచ్ ఆటగాళ్లు కూడా అంతే బలంగా ఉన్నారు. అందుకే బెంచ్ బలంగా ఉంటే జట్టు విజయం సాధిస్తుందని నేను ఎప్పుడూ చెబుతంటాను. భారత జట్టులోని 15 మందిలో ప్రతీ ఒక్కరు మ్యాచ్ విన్నరే. టీమిండియా ఈ టోర్నీ అంతా ఒక ఛాంపియన్‌లా ఆడింది.
సంజూ శాంసన్ ప్రదర్శన అమోఘం. తనకు వచ్చిన అవకాశాలను అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. పరిస్థితులకు తగ్గట్టుగా బ్యాటింగ్ చేస్తూనే.. భారీ హిట్టింగ్‌తో ఇన్నింగ్స్‌ను నిర్మించగల సత్తా అతనికి ఉంది. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ కూడా అసాధారణ ప్రదర్శన కనబర్చారు.
జస్‌ప్రీత్ బుమ్రా భారత బౌలింగ్ విభాగానికి వెన్నెముక. చాలా కాలంగా భారత జట్టును తన భుజాలపై మోస్తున్నాడు. కొత్త బంతి అయినా.. పాత బంతి అయినా.. స్లోయర్, యార్కర్ ఏదైనా సరే.. నా దృష్టిలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్' అని అఫ్రిది కొనియాడాడు. ఈ టోర్నీలో సౌతాఫ్రికాతో మాత్రమే ఓడిన టీమిండియా.. మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించి మూడో టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది.

## సైక్లింగ్ యాత్ర.. 800 కిలోమీటర్లు..!



హైదరాబాద్: ఫిట్‌నెస్, సైక్లింగ్‌పై ప్రజల్లో అవగాహన కలిగించాలనే లక్ష్యంతో ప్రముఖ సైక్లిస్ట్, వెల్‌నెస్ అడ్వకేట్ కాంతి దత్ హైదరాబాద్ నుంచి ముంబైకి సైక్లింగ్ యాత్రను ప్రారంభించారు. మార్చి 7 నుంచి మార్చి 14 వరకు సుమారు 800 కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పై ప్రయాణిస్తూ 30 చోట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఫియర్ ప్రాజెక్ట్ పేరిట, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) సహకారంతో ఈ యాత్రను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పలువురు అతిథులు, ఫిట్‌నెస్ ప్రేమికులు, ప్రముఖులు పాల్గొని కాంతి దత్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడ నుంచే సైక్లింగ్ యాత్రను ప్రారంభించారు. మొత్తం ఎనిమిది రోజుల పాటు సాగనున్న ఈ ప్రయాణంలో దాదాపు 800 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ సుమారు 30 ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ యాత్రలో భాగంగా పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై ఫిట్‌నెస్ ప్రాముఖ్యత, సైక్లింగ్ ప్రయోజనాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించనున్నారు.
ఓ మై గాడ్.. అతని వల్లే గెలిచాం: సూర్యకుమార్ యాదవ్‌ఓ మై గాడ్.. అతని వల్లే గెలిచాం: సూర్యకుమార్ యాదవ్
ఈ సందర్భంగా కాంతి దత్ మాట్లాడుతూ..'మార్చి 7 నుంచి మార్చి 14 వరకు హైదరాబాద్ నుంచి ముంబై వరకు సైకిల్‌పై ప్రయాణం చేయబోతున్నాను. నోవాటెల్‌లో పలువురు అతిథుల సమక్షంలో ఈ యాత్రను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. ఈ ఎనిమిది రోజుల ప్రయాణంలో పలు స్కూళ్లు, కాలేజీలను సందర్శిస్తూ విద్యార్థులకు ఫిట్‌నెస్, సైక్లింగ్ గురించి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తాను. సైక్లింగ్ వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మనసుకు ప్రశాంతత కూడా కలుగుతుంది. ఈ సందేశాన్ని ఎక్కువ మందికి చేరవేయడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం'అని తెలిపారు. సైక్లింగ్‌ను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, యువతలో ఫిట్‌నెస్‌పై ఆసక్తి పెంపొందించాలనేది ఈ సైక్లింగ్ యాత్ర లక్ష్యమని కాంతి దత్ తెలిపారు. అలాగే పర్యావరణానికి అనుకూలమైన రవాణా విధానంగా సైక్లింగ్‌ను ప్రోత్సహించడం కూడా ఈ యాత్ర ముఖ్య లక్ష్యాల్లో ఒకటిగా కాంతి పేర్కొన్నారు.

## వామ్మో సంజూపై ఇంత కుళ్లా? శుభ్‌మన్ గిల్ పోస్ట్‌పై దుమారం!



టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో విజేతగా నిలిచిన టీమిండియాను అభినందిస్తూ శుభ్‌మన్ గిల్ చేసిన పోస్ట్‌పై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ పోస్ట్‌లో సంజూ శాంసన్ పేరును ప్రస్తావించకపోవడాన్ని తప్పుబడుతున్నారు.
అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత్ విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా టీమిండియాకు ఇది మూడో టీ20 ప్రపంచకప్ కావడం విశేషం.

**సంజూ పేరు ఎత్తని గిల్..**

భారత్ విజయాన్ని కొనియాడుతూ శుభ్‌మన్ గిల్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశాడు. 'మన జట్టును చూసి చాలా గర్వపడుతున్నా. భారత్ కోసం ప్రపంచకప్ గెలవడం ఒక కల. మీరు దేశం మొత్తం గర్వపడేలా చేశారు. అభినందలు బాయ్స్'అని భారత జట్టు జాతీయ గీతాలపన ఫొటోను షేర్ చేసిన గిల్.. మరో పోస్ట్‌లో టీమిండియా టైటిల్ అందుకున్న ఫొటోను పంచుకున్నాడు. ఈ పోస్ట్‌కు ఛాంపియన్స్ అనే ట్యాగ్ ఇచ్చాడు.
అప్పుడు గుండె ఆగినంత పనైంది: శివమ్ దూబేఅప్పుడు గుండె ఆగినంత **పనైంది: శివమ్ దూబే**
అయితే ఈ పోస్ట్‌లో శుభ్‌మన్ గిల్ ఏ ఆటగాడిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ అభినందించలేదు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన సంజూ శాంసన్‌ను గిల్ మెచ్చుకోకపోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంజూ శాంసన్‌పై శుభ్‌మన్ గిల్‌కు ఇంత అసూయనా? అని ప్రశ్నిస్తున్నారు. తనకు జట్టులో చోటు లేకుండా చేసాడనే కోపంతో సంజూ శాంసన్‌ను కొనియాడటం లేదని మండిపడుతున్నారు.

**చివరి నిమిషంలో చోటు కోల్పోయిన గిల్..**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ జట్టులో శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే. పేలవమైన స్ట్రైక్‌రేట్‌తో పాటు వరుస వైఫల్యాలతో గిల్ ఉద్వాసనకు గురయ్యాడు. వాస్తవానికి సంజూ శాంసన్‌ను పక్కనపెట్టి మరీ శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా అవకాశాలు ఇచ్చింది. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌లో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించింది. కానీ అతను మాత్రం జట్టు అంచనాలను అందుకోలేకపోయాడు. దాంతో న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు శుభ్‌మన్ గిల్‌పై వేటు వేసిన మేనేజ్‌మెంట్.. ఇషాన్ కిషన్‌తో పాటు సంజూ శాంసన్‌లను ఓపెనర్లుగా కొనసాగించింది.
సాంట్నర్.. అది అరిగిపోయిన డైలాగ్: సూర్యకుమార్ యాదవ్సాంట్నర్.. అది అరిగిపోయిన డైలాగ్: సూర్యకుమార్ యాదవ్
న్యూజిలాండ్‌తో సిరీస్‌లో సంజూ విఫలమవ్వగా.. ఇషాన్ కిషన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో ప్రధాన ఓపెనర్‌గా మారాడు. మెగా టోర్నీ ఆరంభంలో సంజూ బెంచ్‌కే పరిమితం కాగా.. లెఫ్ట్ రైట్ కాంబినేషన్‌లో భాగంగా అవకాశం అందుకొని సత్తా చాటాడు. కీలక మ్యాచ్‌ల్లో రాణించి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు లభించింది. సంజూ శాంసన్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతో పాటు సచిన్, రోహిత్, ధోనీ సంజూ శాంసన్‌ను ప్రత్యేకంగా కొనియాడారు.

**గిల్.. నీకో దండం**

టీమిండియాను అభినందించిన ప్రతీ ఒక్కరూ సంజూ శాంసన్ పేరును ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు. కానీ శుభ్‌మన్ గిల్.. సంజూ పేరు ఎత్తకపోవడంతో నెటిజన్లు మండిపడుతున్నారు. సంజూపై అసూయతోనే గిల్ ఇలా చేశాడని ఆరోపిస్తున్నారు. 'గిల్.. నీ పేలవ ప్రదర్శన కారణంగా టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు కోల్పోయారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, vspnews4@gmail.com